

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


**నెరవాటి స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు**




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 202 పేజీలు - 08 వెల - 05/-

ఆదివారం 19-07-2026


# విక్రమ్-1

## విజయవంతమైన ప్రయోగం

**భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో సరికొత్త మైలురాయి.**

- స్కైరూట్ ఏరోస్పేస్ 'మిషన్ ఆగమన్' విజయవంతం.
- తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగంతో చరిత్ర సృష్టి.
- సాంకేతిక లోపాన్ని అధిగమించి విజయవంతమైన ప్రయోగం.
- విక్రమ్-1తో అంతర్జాతీయ స్పేస్ మార్కెట్‌లో భారత్ సత్తా.

భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం సరికొత్త మైలురాయిని అందుకుంది. దేశీయ స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ పూర్తి స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన తొలి ఆర్బిటల్ క్లాస్ రాకెట్ 'విక్రమ్-1' శనివారం విజయవంతంగా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రభుత్వ సంస్థ అయిన ఇస్రో ఆధిపత్యం వహించిన ఆర్బిటల్ ప్రయోగాల్లో తొలిసారి ఒక ప్రైవేట్ భారతీయ సంస్థ తన సత్తా చాటుతూ అంతర్జాతీయ స్పేస్ మార్కెట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. సాంకేతిక లోపాలను అధిగమించి..





విజయ తీరాలకు! శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు విక్రమ్-1 నింగిలోకి ప్రయాణమైంది. వాస్తవానికి ఈ ప్రయోగాన్ని ఉదయం 11:30 గంటలకే చేపట్టాల్సి ఉంది.

మిగతాది 2లో

## నిరుద్యోగ యువతను గత ప్రభుత్వం

# పట్టించుకోలేదు

**అందెశ్రీ ఒక ఆత్మబంధువు అని కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి**



- ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతివనానికి భూమిపూజ
- కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడి
- తాను సీఎంగా ఉండగా బీఆర్ఎస్ అధికారంలోకి రాదని స్పష్టం

కేసీఆర్ కుటుంబం వందలాది ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకుందని, వారు నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎదిగారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాత అందెశ్రీ గౌరవార్థం ఘట్‌కేసర్‌లో నిర్మించనున్న 'అందెశ్రీ స్మృతివనం' పనులకు ముఖ్యమంత్రి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "దొరల గడీల ముందు తలవంచను" అని చాటిచెప్పిన ధైర్యశాలి అందెశ్రీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రజల కవిగా, గాయకుడిగా అందెశ్రీ అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయనను తన 'ఆత్మబంధువు'గా అభివర్ణించారు. గత పాలకులు ఆయన వంటి గొప్ప కళాకారులను విస్మరించారని

మిగతాది 2లో

# నా అనుమతి లేకుండా చికిత్స వద్దు'..

**సోనమ్ వాంగ్‌చుక్ భార్య విజ్ఞప్తి**



- కుటుంబ సమ్మతి, వైద్యుల అంగీకారం లేకుండా వైద్యం వద్దన్న గీతాంజలి
- ఆరోగ్యం క్షీణించడంతో ఆయన్ను ఆసుపత్రికి తరలించిన పోలీసులు
- హైకోర్టు ఆదేశాలతో చర్యలు తీసుకున్నామన్న పోలీసులు
- అడ్డుకున్న నిరసనకారులతో స్వల్ప ఉద్రిక్తత

తన అనుమతి, కుటుంబ సభ్యుల సమ్మతి లేకుండా సోనమ్ వాంగ్‌చుక్‌కు ఎలాంటి చికిత్స చేయొద్దని ఆయన భార్య గీతాంజలి జె.అంగ్మో విజ్ఞప్తి చేశారు. గత 20 రోజులుగా ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్న వైద్యుల అంగీకారం లేకుండా

మిగతాది 2లో

## జంతర్ మంతర్ వద్ద

# ఉద్రిక్తత...

-కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడిపై ఇంక్ లాంటి ద్రవం చల్లిన మహిళ



2లో

- సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించడంతో ఆందోళన ఉద్రిక్తం
- కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే ఆమరణ నిరాహార దీక్ష

**అహ్మదాబాద్ బాణసంచా యూనిట్‌లో భారీ పేలుడు..**

# 9మంది మృతి

**ఆసుపత్రుల్లో పలువురికి చికిత్స, కొందరి పరిస్థితి విషమం**

- అహ్మదాబాద్‌లోని బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం
- ఈ కేంద్రం అక్రమంగా నడుపుతున్నట్లు పోలీసుల అనుమానం



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో శనివారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అక్రమంగా నిర్వహిస్తున్నట్లు భావిస్తున్న బాణసంచా తయారీ యూనిట్‌లో భారీ పేలుడు సంభవించి మంటలు చెలరేగడంతో 9 మంది మృతి చెందారు. పలువురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే, రామోల్ ప్రాంతంలోని మెహమూద్‌పురాలో ఓ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు జరిగిన వెంటనే 9 మందిని ఎల్.జి. ఆసుపత్రికి

మిగతాది 2లో

# 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

- రాష్ట్రవ్యాప్తంగా రూ.15,274 కోట్ల పట్టణాభివృద్ధి పనులకు గుడివాడ నుంచి శ్రీకారం
- బూతులు తిట్టిన వారి నోళ్లను ప్రజలు తమ ఓట్లతో కడిగేశారన్న చంద్రబాబు
- అక్టోబర్ 2 నాటికి ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులను సహించేది లేదని హెచ్చరిక
- ఈ నెల 22 నుంచి "తల్లికి వందనం" కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ



పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బూతులు తిట్టిన వారి నోళ్లను ప్రజలు తమ ఓట్లతో కడిగేశారని ఘాటుగా వ్యాఖ్యానించారు. కృష్ణా జిల్లా గుడివాడలో శనివారం జరిగిన 18వ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 120 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో రూ.15,274 కోట్ల విలువైన ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.

మిగతాది 2లో



## యూట్యూబర్ రావణ్ రిమాండ్ పొడిగించిన గన్నవరం

# న్యాయస్థానం

- దేశ ద్రోహం కేసును ఎదుర్కొంటున్న రావణ్
- మరో 14 రోజుల పాటు రిమాండ్ పొడిగించిన కోర్టు
- ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న రావణ్

వివాదాస్పద సోషల్ మీడియా పోస్టులు, దేశద్రోహం కేసులో అరెస్ట్ అయిన ప్రశ్న రావణ్ అలియాస్ బచ్చలకూరి జోసెఫ్ జ్యుడీషియల్ రిమాండ్‌ను గన్నవరం

మిగతాది 2లో

# టీ-హబ్ బేబీ 'స్కైరూట్' చరిత్ర సృష్టించింది: కేటీఆర్

- శ్రీహరికోట నుంచి రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించిన స్కైరూట్
- టీహబ్ నుంచే స్కైరూట్ పురుడు పోసుకుందన్న కేటీఆర్
- ఆ సంస్థ ఇప్పుడు గ్లోబల్ స్థాయికి ఎదగడం అందరికి స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

హైదరాబాద్ సరూర్ నగర్ వేదికగా జరిగిన 'యువ సంగ్రామ సదస్సు'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ నమోదైన కీలక అంతరిక్ష విజయాన్ని పంచుకున్నారు. దేశంలోనే తొలిసారిగా శ్రీహరికోట నుంచి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.



2

## గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు

# గిరిజనుల మృతి

- పోలవరం ఎటపాక మండలం గొమ్ముకొత్తగూడెంలో విషాదం
- గోదావరి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయిన గిరిజనులు



2

ఆంధ్రప్రదేశ్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని గొల్లగూడెం సమీపంలో గోదావరి నదిలో ఐదుగురు గిరిజనులు గల్లంతయ్యారు. వారిలో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానిక మత్స్యకారులు, ఈతగాళ్ల సహాయంతో గోదావరి నదిలో గల్లంతైన వారి కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. తీవ్ర గాలింపు అనంతరం వారి మృతదేహాలను వెలికి తీశారు.

# నా అనుమతి లేకుండా చికిత్స వద్దు'..

వాంగ్‌చుక్‌కు ఎలాంటి చికిత్స చేయొద్దని ఆయన భార్య గీతాంజలి జె.అంగ్మో విజ్ఞప్తి చేశారు. గత 20



రోజులుగా ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్న వైద్యుల అంగీకారం లేకుండా నోటి ద్వారా గానీ, సిరల ద్వారా గానీ ఆయనకు ఎలాంటి చికిత్స అందించొద్దని 'ఎక్స్' వేదికగా కోరారు. 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌ను పోలీసులు శనివారం తెల్లవారుజామున ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు, వైద్య నిపుణుల సూచన మేరకు వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఉదయం నిరసన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ సమయంలో తోటి ఆందోళనకారులు నినాదాలు చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేయడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయినా పోలీసులు అత్యంత సంయమనంతో చర్యలు చేపట్టినట్లు ఢిల్లీ డిప్యూటీ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. జంతర్‌మంతర్‌ను శాంతియుతంగా ఖాళీ చేయాలని నిరసనకారులకు విజ్ఞప్తి చేశారు. వాంగ్‌చుక్ ఆరోగ్యంపై విచారణ జరపాల్సిన రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆయనకు రోజూ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ప్రతి పౌరుడి ప్రాణం విలువైనదేనని పేర్కొంటూ, అవసరమైన వైద్య సేవలు అందించాలని కేంద్రానికి సూచించింది. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు బాధ్యతవహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వాంగ్‌చుక్ ఈ నిరాహార దీక్ష చేపట్టారు. ఇదే డిమాండ్‌తో జులై 20న జంతర్‌మంతర్ నుంచి పార్లమెంట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని కూడా ప్రకటించారు.

## అహ్మదాబాద్ బాణసంచా యూనిట్‌లో భారీ పేలుడు.. 9 మంది మృతి

వివరాల్లోకి వెళితే, రామోల్ ప్రాంతంలోని



మెహమూద్‌పురాలో ఓ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు జరిగిన వెంటనే 9 మందిని ఎల్.జి. ఆసుపత్రికి తరలించగా, వారిలో నలుగురు అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్ర గాయాలతో చేరిన ఐదుగురిలో చికిత్స పొందుతూ మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. 95 శాతం కాలిన గాయాలతో వీరు మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరో ఆరుగురిని అసర్వా సివిల్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ఒకరు మరణించారు. పేలుడు శబ్దం వినిపించిన వెంటనే సమీపంలోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (=ాఫ్) సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అహ్మదాబాద్ మేయర్ హితేష్ బారోట్, ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. పేలుడుకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుద్యోగ యువతను గత ప్రభుత్వం పట్టించుకోలేదు

అందెశ్రీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రజల



కవిగా, గాయకుడిగా అందెశ్రీ అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయనను తన 'ఆత్మబంధువు'గా అభివర్ణించారు. గత పాలకులు ఆయన వంటి గొప్ప కళాకారులను విస్మరించారని మండిపడ్డారు. ఇదే క్రమంలో, కల్వకుంట్ల కుటుంబంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడంతో వారు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఏళ్ల తరబడి గ్రూప్-1 వంటి పరీక్షలు కూడా నిర్వహించలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకు భిన్నంగా, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, అభ్యర్థుల తల్లిదండ్రుల సమక్షంలోనే నియామక పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌ల నిర్మాణం కోసం కేసీఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకుందని, మళ్లీ ఎవరైనా అటువంటి ప్రయత్నం చేస్తే ఎదిరించడానికి అందెశ్రీ పాట రూపంలో పుడతాడని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందెశ్రీని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని దుయ్యబట్టారు. ప్రజాకవి గద్దర్‌ను సైతం ప్రజాభవన్ గేటు వద్ద ఎర్రటి ఎండలో నిలబెట్టి అవమానించారని మండిపడ్డారు. వారిద్దరిని అవమానించినప్పుడే దొరల పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత..

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శనివారం నిరసనలు మరింత ఉద్రిక్తంగా మారాయి. గత 21 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు ఆసుపత్రికి తరలించిన కొద్ది గంటలకే, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా, అనుచిత రీతిలో తరలించారని ఆరోపిస్తూ అభిజీత్ ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం తెల్లవారుజామున వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వైద్య నిపుణుల సలహా మేరకు పోలీసులు ఆయన్ను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. అయితే, నిరసనకారులు అప్రమత్తంగా లేని సమయంలో పోలీసులు వాంగ్‌చుక్‌ను బలవంతంగా తీసుకెళ్లారని సీజేపీ ఆరోపించింది. ఈ క్రమంలో తనకు కూడా గాయాలయ్యాయని అభిజీత్ పేర్కొన్నారు. అనంతరం మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తాను ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అభిజీత్ వేదికపై ప్రసంగిస్తున్న సమయంలో ఒక గుర్తుతెలియని మహిళ ఆయనపై సిరా వంటి ద్రవాన్ని విసిరింది. దీంతో అక్కడ ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. వెంటనే స్పందించిన పోలీసులు సదరు మహిళను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఎన్ని దాడులు జరిగినా తాము భయపడబోమని, తామంతా బాబాసాహెబ్ బిడ్డలమని సీజేపీ సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేసింది. నీట్-యూజీ పేపర్ లీక్ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, జూన్ 20 నుంచి సీజేపీ జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## విక్రమ్-1 విజయవంతమైన ప్రయోగం

గంటలకే చేపట్టాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో



ఇంధన వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా ప్రయోగాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. అయినప్పటికీ స్కైరూట్, ఇస్రో శాస్త్రవేత్తలు కేవలం 35 నిమిషాల వ్యవధిలోనే ఆ సమస్యను వేగంగా పరిష్కరించి, రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. దాదాపు 20 నిమిషాల ప్రయాణం తర్వాత విక్రమ్-1 రాకెట్ తన పేలోడ్లను నిర్దేశిత కక్ష్యలోకి అత్యంత ఖచ్చితత్వంతో ప్రవేశపెట్టింది. ఈ విజయంతో స్కైరూట్ సంస్థ ఆనందం వ్యక్తం చేస్తూ.. "హెల్లో స్పేస్... విక్రమ్ 1 వచ్చేసింది" అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. 'మిషన్ ఆగమన్'తో ప్రైవేట్ యుగం ప్రారంభం స్కైరూట్ ఈ చారిత్రక ప్రయోగానికి 'మిషన్ ఆగమన్' అని పేరు పెట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ పేరును ఎంపిక చేశారు. ఈ మిషన్ ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పేలోడ్లతో పాటు, స్కైరూట్ సొంతంగా రూపొందించిన 'స్కోప్' పేలోడ్‌ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష వాతావరణంలో పరీక్షించి కీలక సమాచారాన్ని సేకరించనున్నారు. ఇది భవిష్యత్ వాణిజ్య ప్రయోగాలకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఆకర్షణీయంగా నిలిచిన ప్రత్యేక పేలోడ్లు విక్రమ్-1 రాకెట్ కేవలం ఉపగ్రహాలనే కాకుండా కొన్ని చారిత్రక, ప్రత్యేక వస్తువులను కూడా రోదసిలోకి తీసుకెళ్లింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వహస్తాలతో రాసిన 'వందే మాతరం' పోస్టుకార్డు ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాస్మోస్ డైమండ్స్ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్ విక్రమ్-1 సూక్ష్మ ప్రతిరూపంపై భారత శాస్త్ర ప్రపంచ మార్గదర్శకులైన సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంల చిత్రాలను చెక్కారు. స్కైరూట్ బృందం, ఇస్రో మాజీ ఛైర్మన్లు, ప్రముఖ శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్టుకార్డులను ఒక ప్రత్యేక బాక్స్‌లో భద్రపరిచి రోదసిలోకి పంపారు. 2022లో 'విక్రమ్-ఎస్' ద్వారా దేశంలోనే తొలి ప్రైవేట్ సబ్‌ఆర్బిటల్ రాకెట్‌ను ప్రయోగించిన స్కైరూట్.. ఇప్పుడు 'విక్రమ్-1' ద్వారా తొలి ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగాన్ని కూడా విజయవంతం చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రత్యక్షంగా వీక్షించిన మంత్రి నారా లోకేశ్ ఈ చారిత్రక ఘట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు దేవాంశ్తో కలిసి శ్రీహరికోటలోని ఇస్రో గ్యాలరీ నుండి ప్రత్యక్షంగా వీక్షించారు. రాకెట్ విజయవంతంగా దూసుకెళ్లిన అనంతరం ఆయన శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విక్రమ్-1 విజయంతో గ్లోబల్ స్పేస్ మార్కెట్‌లో చిన్న ఉపగ్రహాల వాణిజ్య ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్‌గా భారత్ నిలవనుంది. అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రైవేట్ కంపెనీలకు బిలియన్ డాలర్ల వ్యాపార అవకాశాలు తలుపు తట్టేందుకు ఈ ప్రయోగం ఒక గట్టి పునాదిగా నిలిచింది.

### యూట్యూబర్ రావణ్ రిమాండ్ పొడిగించిన

## గన్నవరం న్యాయస్థానం

అరెస్ట్ అయిన ప్రశ్న రావణ్ అలియాస్ బచ్చలకూరి జోసెఫ్ జ్యుడీషియల్ రిమాండ్‌ను గన్నవరం న్యాయస్థానం మరో 14 రోజుల పాటు పొడిగించింది. ప్రస్తుతం నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న జోసెఫ్ గడువు ముగియడంతో, జైలు అధికారులు అతడిని వర్చువల్ విధానంలో న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. కేసు తీవ్రతను పరిశీలించిన కోర్టు, రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... సమాజంలోని పలువురు ప్రముఖుల వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం, ఆ వీడియోలను సోషల్ మీడియా వేదికగా వైరల్ చేయడంతో జోసెఫ్‌పై గతంలోనే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అయితే, ఈ అరెస్ట్ అనంతరం అతడి వ్యక్తిగత మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పరిశీలించగా, మరికొన్ని షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ నిషేధిత గ్రూపులైన మావోయిస్టుల సిద్ధాంతాలను సమర్థిస్తూ రావణ్ ప్రత్యేకంగా వీడియోలు రూపొందించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ డిజిటల్ ఆధారాలతో కేసు తీవ్రత పూర్తిగా మారిపోయింది. దేశ సార్వభౌమాధికారానికి విఘాతం కలిగించేలా వ్యవహరించినందుకు గానూ అతడిపై దేశద్రోహం కేసుతో పాటు, అత్యంత కఠినమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఖూ=ాూ) కింద అదనపు సెక్షన్లను నమోదు చేసి విచారణను వేగవంతం చేశారు.

### గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు గిరిజనుల మృతి


(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే... నిత్యం వెళ్లేలాగే వీరంతా కలిసి గోదావరి నదిలో చేపలు పట్టేందుకు వెళ్లారు. అయితే నదిలో ఒక చోట అంచనా తప్పి, ఊహించని విధంగా నీటి లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతంలోకి దిగడంతో ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. మృతి చెందిన వారందరినీ గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన వారు మృతి చెందడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## టీ-హబ్ బేబీ 'స్కైరూట్' చరిత్ర సృష్టించింది

ఈ అద్భుత రికార్డు సృష్టించిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ మరెక్కడో కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'టీ-హబ్' వేదికగానే పురుడు పోసుకుందని గర్వంగా ప్రకటించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయిన తరుణంలో... దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ ఒక ప్రైవేట్ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపిన ఘనత స్కైరూట్ కంపెనీకే దక్కుతుందని కేటీఆర్ కొనియాడారు. మన హైదరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా స్టార్టప్‌గా ప్రస్థానం మొదలుపెట్టిన ఒక సంస్థ, ఇవాళ ప్రపంచ స్థాయిలో దేశం గర్వించేలా ఎదగడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. శ్రీహరికోట సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం అత్యంత విజయవంతంగా ముగిసిందని కేటీఆర్ తెలిపారు. ఈ చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించిన స్కైరూట్ టీమ్‌కు సభకు హాజరైన నిరుద్యోగ యువత, విద్యార్థులంతా చప్పట్లతో ఘనంగా అభినందనలు తెలపాలని అన్నారు. మరోవైపు, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో సహకారంతో ప్రైవేట్ రంగానికి చెందిన తొలి దేశీయ రాకెట్ ప్రయోగం సక్సెస్ కావడంతో... అటు ఇస్రో సైంటిస్టులతో పాటు ఇటు స్కైరూట్ కంట్రోల్ సెంటర్‌లోనూ పండుగ వాతావరణం నెలకొంది.

## 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు: గుడివాడలో చంద్రబాబు



అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రాన్ని కాలుష్య రహిత, చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

స్వచ్ఛ రాజకీయాల కోసమే ఎన్టీఆర్ పార్టీ స్థాపన

దివంగత ఎన్టీఆర్ తొలిసారి ప్రజాక్షేత్రంలో నిలిచిన గుడివాడ నుంచే స్వచ్ఛ రాజకీయాలకు పునాది పడిందని చంద్రబాబు గుర్తుచేశారు. స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన ప్రజాప్రతినిధులు, తెలుగువారి ఆత్మగౌరవం అనే లక్ష్యాలతోనే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. గతంలో ఉన్న స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధి, సంక్షేమానికి ఆయన శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి, సంపద సృష్టి లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు ఊడ్చడం కాదని, పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని కాపాడటమే అసలు లక్ష్యమని వివరించారు.

అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 140 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, దానిని తొలగించి ఇప్పుడు స్వచ్ఛ పథం, ఆపరేషన్ క్లీన్ స్వీప్ వంటి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని శుభ్రం చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని చెత్త రహితంగా మారుస్తామని ప్రకటించారు. దీనికోసం రూ.528 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే 8 ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటింటికీ చెత్త సేకరణ కోసం 126 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించామని, త్వరలో మరో 1104 ఇ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచే తడి, పొడి చెత్తను వేరుచేయాలని, 'నెట్ జీరో' వ్యర్థాల విధానాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తప్పు ఎవరు చేసినా ఉపేక్షించం గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, ప్రజలు సంతోషంగా జీవించే పరిస్థితి లేకపోయిందని చంద్రబాబు విమర్శించారు. రాజకీయాల్లో క్రిమినల్ ధోరణులు, కుట్రలు, సోషల్ మీడియాలో అసభ్య పోస్టులతో ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై అసభ్య పోస్టులు పెట్టి, ప్రశ్నిస్తే భావ ప్రకటనా స్వేచ్ఛ అనడం దారుణమన్నారు. ప్రజల జీవితాలకు ఆటంకం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదని, తప్పు చేసిన వ్యక్తి ఏ పార్టీకి చెందిన వారైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గుంటూరులో మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించిన టీడీపీ కార్యకర్తను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసి అరెస్ట్ చేయించామని, శ్రీకాకుళం ఘటనలోనూ బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా, పేదల పక్షాన నిలిచే మనసుందని అన్నారు. ఈ నెల 22 నుంచి 24 మధ్య "తల్లికి వందనం" పథకం కింద 67.47 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,122 కోట్లు జమ చేయనున్నట్లు ప్రకటించారు. మరోవైపు, 12 ఏళ్ల క్రితం నీళ్లు లేక ఇబ్బంది పడిన కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా 450 టీఎంసీల గోదావరి జలాలను అందించి రూ.50 వేల కోట్ల సంపద సృష్టించామని గుర్తుచేశారు. అక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తూ ఆదుకుంటున్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడివాడ బస్టాండ్ అభివృద్ధికి అన్నే నరసింహారావు దంపతులు రూ.3 కోట్లు విరాళం ప్రకటించారు. సాయి శ్వేత అనే గృహిణి అమరావతి కోసం తన బంగారు గాజులను విరాళంగా ఇచ్చారు. వారిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# మార్పు వచ్చింది... పురుషులకు సీటు ఇద్దాం!

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటో.. చర్చనీయాంశంగా మారిన సందేశం**




పల్లె వెలుగు 18.హైదరాబాద్: తెలంగాణలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత బస్సుల్లో రద్దీ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో నిలబడి ప్రయాణిస్తున్న పురుషుల ఫోటోతో పాటు "మార్పు వచ్చింది... తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు సీటు ఇద్దాం" అనే సందేశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పోస్టు నెటిజన్లలో చర్చకు దారితీసింది. కొందరు ఇది సరదాగా చేసిన ప్రచారమని అభిప్రాయపడుతుండగా, మరికొందరు రద్దీ సమయంలో వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్నవారితో పాటు అవసరమైతే పురుషులకు కూడా సీటు ఇవ్వాలనే మానవత్వాన్ని గుర్తు చేసే సందేశమని వ్యాఖ్యానిస్తున్నారు.అయితే ఇది ప్రభుత్వం లేదా ఆర్టీసీ విడుదల చేసిన అధికారిక ప్రకటన కాదు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక సందేశం మాత్రమే కావడం గమనార్హం.

# ఈవీఎం గోదాముల భద్రతపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాసపు తనిఖీ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం నంద్యాల



పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్‌లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) గోదాములను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రతకు సంబంధించిన అన్ని రక్షణ చర్యలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా అమలవుతున్నాయా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాముల వద్ద అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, డోర్ లాక్ సీళ్ల పరిస్థితి, సీసీటీవీ నిఘా వ్యవస్థ పనితీరు, అగ్నిమాపక పరికరాల అందుబాటు, భద్రతా నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమైన అంశమన్నారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని భద్రతా చర్యలను నిరంతరం అప్రమత్తంగా కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పోలీసు లాగ్‌బుక్‌ను పరిశీలించి విధుల నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. భద్రతా వ్యవస్థలో భాగమైన సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, అగ్నిమాపక పరికరాలు ఎప్పటికప్పుడు వినియోగానికి సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తహసీల్దార్ సత్య శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 18: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి 50వేల రూపాయల చెక్కును అందజేశారు. వేల్పనూరు క్యాంప్ ఆఫీసులో శనివారం ఆటో డ్రైవర్ నాగేష్ కుటుంబానికి ఎమ్మెల్యే బుడ్డా చెక్కును అందజేశారు. రెండు సంవత్సరాల క్రితం ఆటో డ్రైవర్ నాగేష్ ఓ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ కు ముగ్గురు సంతానం కాగా అకస్మాత్తుగా ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో తల్లడిల్లి పోయింది. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డు మధుసూదన్ రెడ్డి ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. శనివారం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆ కుటుంబానికి చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందజేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, వడ్డు మధుసూదన్ ఇంటికి ఆటో డ్రైవర్ కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామస్తుల పట్టుదల, మంత్రి కృషితో అంబాపురం లోనికి ఆర్టీసీ బస్సు

గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరింది. గ్రామస్తుల పట్టుదల మరియు మంత్రి గారి ప్రత్యేక



కృషితో అంబాపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభమయ్యాయి. ఇన్ని రోజులు రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు, సంతకాలు చేసి పి. రామువెూహాన్, నర్యనారాయణ, మురళి,తిమ్మయ్య,మధు శేఖర్, రాజమద్దయ్య, ఎర్రన్న, గొర్లగుట్ట వెంకటసుబ్బయ్య,మంత్రి గారికి వినతి పత్రం అందజేయడంతో స్పందించి రోడ్ల భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారు. బస్సు రాకతో విద్యార్థులు, రైతులు, వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు మంత్రి గారికి, ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నెరవాటి స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు

నంద్యాల ప్రతినిధి. జూలై 18 . (పల్లె వెలుగు




):నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం ఇన్వెస్టిచర్ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం విద్యార్థుల ప్రార్థనా గీతం స్వాగత గీతంతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించిన మార్చ్‌పాస్ట్ అందరినీ ఆకట్టుకుంది. తర్వాత విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు, సాంస్కృతిక నృత్యాలు సభికులను విశేషంగా అలరించాయి. ఈ ప్రదర్శనల ద్వారా నాయకత్వం, దేశభక్తి, సామాజిక బాధ్యత, ఐక్యత వంటి విలువలను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సుష్మిత ఆర్., ఐపీఎస్., నంద్యాల జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, వి. రామచంద్రరావు, నంద్యాల సీనియర్ న్యాయవాది విద్యార్థి నాయకులకు జెండాలు, బ్యాడ్జీలు, శాష్‌లు అందజేసి హెడ్ బాయ్, హెడ్ గర్ల్, వైస్ హెడ్ బాయ్, వైస్ హెడ్ గర్ల్ మరియు నాలుగు హౌస్ కెప్టెన్లను అధికారికంగా బాధ్యతల్లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుష్మిత ఆర్., ఐపీఎస్. మాట్లాడుతూ నాయకత్వం అనేది ఒక పదవి కాదని, అది బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, ధైర్యం, సేవాభావంతో ముందుకు సాగాలని, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. వి. రామచంద్రరావు మాట్లాడుతూ నిజాయితీ, న్యాయం, నైతిక విలువలు ప్రతి విద్యార్థి జీవితానికి పునాది కావాలని అన్నారు. నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విద్యార్థులు తమ ప్రవర్తనతో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, వినయం, బాధ్యత, సమానత్వంతో వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు మంచి సంభాషణా నైపుణ్యాలు పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎన్. ఆనంద్ గుప్తా, కరస్పాండెంట్ ఎన్. రోహిత్, ప్రిన్సిపాల్ మొమీన్ ఫరాయతుల్లా ప్రసంగిస్తూ విద్యార్థి నాయకులను అభినందించారు. నాయకత్వం అంటే సేవ, క్రమశిక్షణ, బాధ్యత, జట్టుగా పనిచేసే తత్వమని పేర్కొంటూ ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసుకుని పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. చివరిగా విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేయగా, జాతీయ గీతాలాపనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రకృతి వనం మాయం... కబ్జాల కోసం పచ్చదనాన్ని బలి చేశారా?

- **చీర్యాల. ఎన్ ఎస్ ఆర్ బృందావనంలో సంచలన ఆరోపణలు... అధికారుల మౌనం ఎందుకు?**
- **పచ్చదనాన్ని పరిరక్షించాల్సిన అధికారులు మౌనం పాటిస్తే... ప్రకృతి వనాలు కూడా కబ్జాలకు బలికావాల్సిందేనా?" అనే ప్రశ్న ఇప్పుడు చీర్యాల ప్రజల నోట వినిపిస్తోంది.**

పల్లె వెలుగు..18.చీర్యాల, కీసర మండలం: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలం చీర్యాల గ్రామంలోని ఎన్ఎస్ఆర్. బృందావనం కాలనీలో ఒకప్పుడు పచ్చని చెట్లతో, ఆహ్లాదకర వాతావరణంతో ప్రజలకు ఊపిరి పోసిన ప్రకృతి వనం నేడు పూర్తిగా కనుమరుగవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒకప్పుడు చీర్యాల గ్రామ.సెక్రటరీ నారాయణ గౌడ్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేసిన ఈ వనం ప్రస్తుతం ఖాళీ స్థలంగా మారడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వనం కోసం కేటాయించిన స్థలంలో చెట్లు కనిపించకపోవడం, గుర్తింపు బోర్డు చెరిగిపోవడం, పార్కు ఆనవాళ్లు కూడా లేకపోవడంతో "ప్రకృతి వనం పేరుతో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు పథకం






రచించారా?" అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, కోట్ల రూపాయల విలువ చేసే ఈ స్థలంపై కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా కన్నేశారని, అందుకే ముందుగా ప్రకృతి వనాన్ని నిర్వీర్యం చేసి ఖాళీ స్థలంగా మార్చే ప్రయత్నం జరిగిందని అంటున్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఒకప్పుడు పిల్లలు ఆడుకున్న పార్కు... వృద్ధులు సేదతీరిన ప్రకృతి వనం... ఇప్పుడు బీడు భూమిలా మారడం వెనుక అసలు కారణాలేమిటో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల డిమాండ్లు: ప్రకృతి వనం మాయం వెనుక ఉన్న వాస్తవాలను వెంటనే బయటపెట్టాలి. స్థలాన్ని సర్వే చేసి కబ్జాల ప్రయత్నాలు జరిగాయా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రకృతి వనాన్ని యథాతథంగా పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి "పచ్చదనాన్ని పరిరక్షించాల్సిన అధికారులు మౌనం పాటిస్తే... ప్రకృతి వనాలు కూడా కబ్జాలకు బలికావాల్సిందేనా?" అనే ప్రశ్న ఇప్పుడు చీర్యాల ప్రజల నోట వినిపిస్తోంది.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు.

- **నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు రామకృష్ణ పిజి కళాశాలలో నిర్వహణ.**
- **పాల్గొంటున్న 26 జిల్లాల జట్లు.**
- **జాతీయ స్థాయిలో పాల్గొనే రాష్ట్ర జట్టు ఎంపిక.**







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జూలై 20వ తేదీ అంతర్జాతీయ చెస్ దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో శనివారం నంద్యాలలో రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి సీనియర్ ఓపెన్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా,నంద్యాల జిల్లా క్రీడా భారతి అధ్యక్షులు, శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్,రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత్ రెడ్డి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు,విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. కేవలం చదువు మాత్రమే ఉంటే సరిపోదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ చదరంగం క్రీడ వారిలో ఏకాగ్రత పెంచుతుందని అన్నారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో కృత్రిమ మేధ వినియోగం పెరిగితే వారి మెదళ్లు సృజనాత్మకంగా ఆలోచన చేసే శక్తిని కోల్పోతారని,చదరంగం వారి మేధో శక్తికి పదును పెడుతుందని అన్నారు.

సుధాకర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో చెస్ క్రీడకు ప్రాచుర్యం పెరగడానికి జిల్లా చెస్ సంఘం కృషి ప్రశంసనీయమన్నారు. క్రీడలలో ఓటమి చెందిన వారు నిరుత్సాహపడకుండా నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించాలని కోరారు.

హేమంత రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సంఘం తరపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి, టోర్నమెంట్ నిర్వాహకులు రామసుబ్బారెడ్డి, చీఫ్ ఆర్బిటర్ వెంకట కుమార్ మాట్లాడుతూ ఈ పోటీలలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 264 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, అందులో 124 మంది ఫిడే రేటింగ్ ఉన్న క్రీడాకారులని తెలిపారు. ఆదివారం సాయంత్రం ముగింపు ఉత్సవంలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు బహూకరించడం జరుగుతుందని తెలిపారు.

డాక్టర్ రామకృష్ణారెడ్డి రిబ్బన్ కత్తిరించి ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ రవి కృష్ణ,హేమంత రెడ్డి చెస్ బోర్డు పై పావులు కలిపి చదరంగం పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత రెడ్డి,చీఫ్ ఆర్బిటర్ వెంకట కుమార్,జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం కార్యవర్గ సభ్యులు, కర్నూలు జిల్లా చెస్ సంఘం కార్యదర్శి కామిశెట్టి శ్రీనివాస్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ ,జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు, సంయుక్త కార్యదర్శి అమిదేల జనార్ధన్, సహా కోశాధికారి డాక్టర్ శ్రవణ్,సభ్యులు జగన్, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి,ఇమామ్, రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన చదరంగం క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు వద్దు ఆడపిల్లల ఆదరణే ముద్దు



పల్లె వెలుగు:భారతీయ కుటుంభాల్లో బాలికల కంటె బాలురకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి రాజ్యమేలుతుంది. కుటుంభంలోనే బాలుర బాలికల మధ్య వివక్ష చోటుచేసుకుంది. బాలుర బాలికల మధ్య సామాజిక ఆర్థిక అసమానతలు ఉన్నాయి. కుటుంభ సామాజిక' ఆర్థిక స్థతిగతులు కుమారుణ్ణి ఆస్తిగా కుమార్తెను బాధ్యతగా భావించే సాంప్రదాయం కొనసాగుతుంది. కుమార్తెను ఆర్థిక భారంగా బావించే సామాజిక పరిస్థితి బాలికల పాలిట శాపంగా మారిందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. పుట్టబోయే బిడ్డ "ఆడశిశువు" అని తెలియగానే గుట్టు చప్పుడు కాకుండా గర్భస్రావానికి పాల్పడుతున్నారు.చట్టము ఉన్న ఫలితం సున్న 1870 లో బ్రిటిష్ ప్రభుత్వం " ఆడశిశువు హత్యా నిరోధక చట్టం" తెచ్చినప్పటికి అమలుకు నోచుకోలేదు. 2020 లో ఐ'రా'స జనాభా నిధి సంస్థ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం తల్లి కడుపులో పెరిగేది ఆడపిల్ల అని తెలిసిన మరు క్షణమే 4.58 కోట్ల మంది బాలికలు హత్యకు గురైనారని తెలిసింది.వాషింగ్టన్ కేంద్రంగా పని చేస్తున్న" ప్యూ రీసెర్చ్ సెంటర్" అధ్యయనం ప్రకారం 2009-2019 ఒక దశాబ్ద కాలంలో 90 లక్షల మంది పిల్లలుమరణించారని తెలిపింది.ఆడపిల్ల అంటే ఆడపిల్లనే అనే సంస్కృతి సమాజంలొ నెలకొనడం బాలికల పాలిట శాపం గా పరిణమించింది. తల్లి గర్భంలో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలియగానే "భ్రూణ ఎ ´ ా త ´ ్య ల క ´ ు ’ ’ పాల్పడటంసర్వసాధారణమైంది.ఆడపిల్లలు నిర్లక్ష్యం కుటుంబం నుండే ఆడపిల్ల పెంపకంలో నిర్లక్ష్యానికి వివక్షతకు గురికావడం విచారకరం. కుటుంభం నుండి మొదలైన వివక్షత నిర్లక్ష్యం చిన్న చూపు బాలికల అభివృద్ధికి వారి సాంస్కృతిక 'సాంఘీక ' ఆర్థిక' సామాజిక వికాసానికి గొడ్డలిపెట్టుగా పరిణమించింది . సమస్యల విషవలయంలో చిక్కుకు పోయిన ఆ డ ´ ఎ ి ల ్ల ల అ బి ్ వ ృ ది ్ధ 'సంక్షేమంఆశించినమేరకుజరుగ లేదు ఆడపిల్లలను కించపరచడం సామాజిక రుగ్మతైంది. పేదరికం' నిరుద్యోగం 'నిరక్షరాస్యత ఆడబిడ్డను పోషించే స్థోమత లేక బడుగు బలహీన వర్గాలు గిరిజన 'కొండజాతి ప్రజలు అడ శిశువులను విక్రయిస్తున్నారు. కష్టపడి పెంచి చదువులు చదివించి నప్పటికి పెళ్ళి టైంలో వరుడికి కట్నం కానుకలు ఇవ్వాల్సి వస్తుంది.వరకట్న దురాచార రద్దు కోసం చేసిన చట్టాలు అమలు కావడం లేదు. పుట్ట పోయే బిడ్డ ఆడబిడ్డ అని తెలిస్తే గర్భ స్రావం చేసే వైద్య వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. పెళ్ళి టైంలో బారీ కట్నం కానుకలుఇవ్వలేమని .భార్యా భర్తల మధ్య గొడువలు అల్ప ఆదాయాలు ఆడ పిల్లను కనటానికి కుటుంబ సభ్యుల సపోర్ట్ లేకపోవడం.

***ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం లభించక పోవడం మొన్నగు కారణాలు ఆడ శిశువుల హత్యలను ఆపలేక పోతున్నాయి.బాలికలపై మహిళల పై పాఠశాలల్లో పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేదింపులు అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. మహిళల అక్రమ రవాణా మహిళపై దాడులుపెరుగుతున్నాయి.బాలికలకు భద్రత లేదు. ఇలాంటి స్థితి గమనించిన తల్లితండ్రులు ఆడపిల్లలను గర్భంలోనే తొలగించు కోవడానికిమొగ్గు చూపుతున్నారు.***

మొబైల్ స్కానింగ్ సెంటర్స్ ద్వారా లింగ నిర్దారణ పరీక్షలు చేసి ఆడశిశువు అని తేలగానే భారీ సంఖ్యలో అబార్షన్లు చేయించు కుంటున్నారు. కొడుకు కావాలని కోరుకునే తల్లి తండ్రులను లక్ష్యంగా చేసుకొని స్కానింగ్ సెంటర్స్ నిర్వాహకులు భారీగా డబ్బులుగుంజుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశములో ప్రతి 110 మంది బాలురకు కేవలం 100 మంది బాలికలే ఉన్నారని సర్వేల్లో తేలింది.

చట్టాలు విఫలం బాలికలకు విద్య వైద్యం ఆహారం చట్టబద్దమైన హక్కు ఆరోగ్య సంరక్షణ,' సామాజిక 'భద్రత బాల్యవివాహాలు నుండి బాలికలకు విముక్తి కల్పించాలని ప్రవేశపెట్టిన అనేక చట్టాలు' పథకాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు.సమస్యలే ఆడపిల్లల ఆస్తులుగా అవమానాలు నిర్లక్ష్యం అనారోగ్యం వేతన వివక్ష వారికి ఆభరణాలుగా పరిణమించాయి.రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంకేంద్ర ప్రభుత్వం 2015లో చేపట్టిన " "భేటీ బచావో బేటి పడావో' అనే పథకం ఆడపిల్లల అభివృద్ధికి వారి సాంఘిక ఆర్థిక వికాసం కోసం ప్రవేశ పెట్టిన పథకం రాష్ట్ర ప్రభుత్వాల అమలులో నిర్లక్ష్యం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు. కేంద్ర మహిళా 'శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2015 ఏప్రిల్ నుండి జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడానికి నేషనల్ గర్ల్స్ డెవలప్ మెంట్ మిషన్ కార్యక్రమ రూపకల్పన జరిగింది.బాలికల సంరక్షణ కొరకు ఆడపిల్లలకు షరతులతో కూడిన ధనలక్ష్మి పథకం' కిశోరి శక్తి యోజన సుకన్య 'స్వమృద్ధి యోజన పౌష్టి ఆహార పథకం మొదలగు పలు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది 1989వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల అంతర్జాతీయ ఒడంబడికను రూపొందించి సభ్య దేశాలలో ఆడపిల్లల సామాజిక ఆర్థిక సాంఘిక సాంస్కృతిక హక్కుల పరిరక్షణకు పూనుకున్నది.స్త్రీల నిరక్షరాస్యత

జనాభాలో నేటికీ 20 కోట్ల మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారు. వీరిని అక్షరాస్యులను చేసినప్పుడు మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుంది.తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి రోజురోజుకీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది. ఇలాగే కొనసాగితే చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది 2011లో స్త్రీ పురుష నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలు ఉన్నారు. ఇందులో ఆరు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలు ప్రతి వెయ్యి మంది బాలురకు 914 మంది మాత్రమే ఉన్నారు.బాల్యవివాహాలు దేశంలో 26.5శాతం బలవంతపు బాల్య వివాహాలు జరుగు తున్నాయి.ప్రపంచంలో జరుగుతున్న 40 శాతం బాల్యవివాహాలు మన దేశంలో జరుగుతున్నాయని "యూనిసెఫ్ "వెల్లడించింది . మన దేశంలో 40 శాతం బలవంతపు బాల్య వివాహాలు పశ్చిమబెంగాల్లో చోటుచేసుకోవడంగమనార్హంభ్రూణహత్యాలుఆడ పిల్లను మైనస్ గా భావించి మగ శిశువును ప్లస్ గా పరిగణించే మానసిక స్థితి సమాజంలో నెలకొనడం వల్ల పుట్టుకతోనే ఆడపిల్లల భ్రూణహత్యాలకు బలై వివక్షతకుగురౌతున్నారు.1970 వ దశాబ్దంలో మగ పిల్లవాడు పుట్టే వరకు ఆడ పిల్లలను కనే వారు.జనాభా పెరుగుదల సమస్యగా మారడంతో గర్భస్రావం ఒక పరిష్కారంగా ముందుకు తీసుకు వచ్చింది.1990 దశాబ్దంలో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ విధానాలు అందుబాటులోకి రావడం వల్ల భ్రూణ హత్యలు ఎక్కువైనాయి. కేంద్ర ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం- 1994 లో ప్రవేశ పెట్టింది.2004 లో సవరించారు.ఐనప్పటికి గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. భ్రూణ హత్యలకు పాల్పడిన వారికి వారిని ప్రోత్సహించిన వారికి 50 వేల రూపాయల జరిమానా' జైలు శిక్ష విధించాలని నిబంధనలు పాటించకపోవడంశోచనీయం

### బాలికలు పేదరికం

బాలికలకు ఉన్నత విద్య సమస్యగా మారింది. నేటికీ 40 శాతం పైగా బాలికలు పదవ తరగతి కంటే ముందే బడి మానేస్తున్నారు బడి మానుకొని గ్రామాలలో వ్యవసాయ రంగంలో అసంఘటిత 'ప్రైవేట్ రంగంలో బాలకార్మికులుగా పనిచేస్తున్నారు. శ్రమ దోపిడీకి 'లైంగిక వివక్షతకు భిక్షాటనకు గురవుతూ తమ అమూల్యమైన బాల్య దశను పేదరికం 'ఆకలిచావులు అల్ప పౌష్ఠికాహారం అనారోగ్యానికి గురౌతున్నారని అనేక అధ్యయనాలల్లోతేలింది. .

ప్రభుత్వం బాలికల సంరక్షణ చర్యలు బాలికల సమగ్ర వికాసానికి ' సంరక్షణకు అవసరమయ్యే విధానాలను అమలు చేయాలి.

బాలికల భద్రత " లింగ నిష్పత్తి విద్య 'వైద్యం ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. బాలికలకు బాలురతో పాటు సమాన అవకాశాలు సమాన హక్కులు' స్వేచ్ఛ కల్పించాలి .

***.బాలికల అభివృద్ధియే లక్ష్యంగా జాతీయ విద్యా విధానంలో పలు పథకాలు ప్రవేశపెట్టడం బాలికలకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడం సమాన విద్యావకాశాల సాధనకు" ప్రతేక నిధిని" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమైనచర్య. బాలికల హక్కుల రక్షణ భద్రత పౌరసమాజం సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ఆడపిల్లలను మగపిల్లలతో పోటీ పడేట్లు ప్రోత్సహించాలి .అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి . ఆడపిల్లల అభివృద్ధి దేశాభివృద్ధిగా భావించాలి. దేశ ప్రగతి పురోగతిలో ఆడపిల్లలు మానవ వనరులుగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేయాలి. బడుగు బలహీన వర్గాల్లో బాలికలకు ఉచిత విద్య వైద్యం అందించాలి. సమాజంలో మహిళాల పట్ల గౌరవంఆర్థికస్థాయి.సామాజిక హోదా పెంచాలి.***

,బాలికల సంరక్షణ ప్రభుత్వం బాల్య వివాహాలు బాలికల అక్రమ రవాణా' అత్యాచారాలు లైంగిక వివక్ష మొదలగు సమస్యల నుండి ఆడ పిల్లలను సంరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి .పౌరసమాజం యువజన సంస్థలు 'మహిళా సంఘాలు 'స్వచ్ఛంద సంస్థలు ఆడపిల్లల సంరక్షణ హక్కులరక్షణకుపాటుపడాలి

బాలికలు డిజిటల్ విద్య ప్రభుత్వం బాలికలకు డిజిటల్ విద్య టెక్నాలజీ ఆధునాతన సాంకేతిక ఉన్నత విద్య 'ఉపాధి దోహక విద్యను ఉచితంగా అందుబాటులోకి తేవాలి . బాలికలకు వృత్తి నైపుణ్య విద్యను అందించాలి . బాలికల సామాజిక' ఆర్థిక స్థాయి పెంచే పథకాలను అమలు చేయాలి .

మహిళా రిజర్వేషన్స్ కేంద్ర రాష్ట్ర 'ప్రభుత్వ 'ప్రైవేట్ రంగ ఉద్యోగ నియామకాల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశ పెట్టి రాజకీయాలలో స్త్రీల వాటా పెంచాలి.మహిళా సాధికారిత

ప్రభుత్వం మహిళా సాధికారిత సాధనకు ఉద్యమించాలి. శాస్త్ర సాంకేతిక 'పారిశ్రామిక 'వ్యవసాయ వ్యాపార 'వాణిజ్య 'రాజకీయ రంగాలలో మహిళా వికాసానికి ప్రభుత్వం పెద్ద పీట వెయ్యాలి .బాలికల కొరకు ప్రత్యేక పాఠశాలలు కళాశాలలు ఏర్పాటు చేసి ఇంటర్మీడియేట్ వరకు ఉచిత వొకేషనల్ విద్య అందించాలి. భ్రూణ హత్యలను నిరోధించే చట్టాలు అందుకు దారి తీసే పరిస్థితులపై పోరాడే చట్టాలను పటిష్ఠంగా అమలు పరచాలి.వరకట్న నిషేధ చట్టం1961 లైంగిక నేరాల నుండి ఆడ పిల్లలకు రక్షణ కల్పించే.చట్టం2012

***ను సమర్ధవంతంగా అమలు చేయాలి. మగ పిల్లల కోసం ఎదురుచూస్తున్న దంపతులను ఆశా కార్యకర్తలు అంగన్ వాడి కార్యకర్తలు గుర్తించి గర్భ స్రావం వల్ల కలిగే అనారోగ్యం నష్టాల పట్ల "కౌన్సెలింగ్ "ఇవ్వాలి. ప్రతి గ్రామంలో "గ్రామ సభ" తల్లుల సంఘాలు ' మహిళా సంక్షేమ చట్టాలు 'భ్రూణ హత్యలకు పాల్పడితే వేసే జరిమానాలు శిక్షల పట్ల చర్చలుజరపాలి .అవగాహన చైతన్యం కలిగించాలి.ఆడపిల్లలను పుట్టనిద్దాం బతుకనిద్దాం చదువనిద్దాం ఎధుగనిద్దాం అన్న నినాదం విధానమైనప్పుడే బాలికల సంక్షేమం అభివృధి భద్రత సమగ్ర అభివృధి జరుగుతుంది . అమ్మాయి లేనిదే అవని లేదు .స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. అందువల్ల ఆడపిల్లలను రక్షించుదాం. అమ్మాయిలను ఆదరిద్దాం. బాలికల భవితకు బంగారు బాటలు వేద్దాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరంసామాజిక ఆర్థిక అధ్యయన వేదిక.***

# సోనం వాంగ్ చుక్ అరెస్టును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన.






పల్లె వెలుగు నంద్యాల రూరల్. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక దీక్ష చేపట్టిన ప్రముఖ పర్యావరణ వేత్త, రామ్ మెగసెసే అవార్డు గ్రహీత సోనం వాంగ్ చుక్ ఈరోజు ఉదయము అక్రమంగా అమానుషంగా దీక్ష శిబిరాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించడాన్ని నిరసిస్తూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస్ సెంటర్లో నల్ల రిబ్బన్లతో నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్ష వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవాధ్యక్షులు అబులెస్. ఎస్ డి పి ఐ నాయకులు కరిముల్లా. జిక్కి భాయ్. సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ

దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పర్యావరణవేత్త, రామ్ మెగసెసే అవార్డు గ్రహీత సోనం వాంగ్ చుక్ గత నెల ఆఖరి నుండి న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారని . నేటికీ 20 రోజులు గడుస్తున్నా యని సోనం వాంగ్ చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం విచారకరం. మోడీ సర్కార్ పాలన కేవలం కార్పొరేట్లకు అనుకూలంగా సాగుతోందని అన్నారు . అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ లక్షలాదిమంది విద్యార్థుల్లో నిరాశను నింపింద ని పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా ఆందోళన జరుగుతున్నప్పటికీ ప్రధాని మోడీ పట్టించుకోకపోవడమే కాకుండా ఆయన దీక్ష శిబిరాన్ని ఢిల్లీ ప్రభుత్వం అర్థాంతంగా ఈరోజు భగ్నం చేయడము దుర్మార్గమైన చర్య అని అన్నారు ప్రముఖ సైంటిస్టుగా, ఉపాధ్యాయునిగా సోనం వాంగ్ చుక్ ఎంతో కీర్తి గడించారు. లడక్ ప్రాంతంలో తాగేందుకు మంచినీళ్లు లేని పరిస్థితుల్లో మంచు పర్వతాలను కరిగించి నీళ్లుగా మార్చారు. సియాచిన్ ఏరియాలో మైనస్ డిగ్రీలలో ఉండే చలి తీవ్రతను తట్టుకునేలా సైనికులకు వేడి కల్పించే పరికరాలను తయారు చేశారని తెలిపారు . ఇండియా సరిహద్దుల్లో చొరబాట్లను వ్యతిరేకించి, పలు పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన ఇప్పుడు దేశం కోసం, న్యాయం కోసం, విద్యార్థుల కోసం నిరవధిక దీక్ష చేస్తున్నా ఏ మాత్రం పట్టించుకోని విదేశాలకు పరిమితమవుతూ విద్యార్థి యువజన సమస్యలపై ఏమాత్రం పట్టించుకోని పాశవిక నరేంద్ర మోడీ ప్రభుత్వం సోనం వాంగ్ చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ కర్కశంగా మోడీ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ సోనం వాంగ్ చుక్ కు ఏదైనా జరిగితే ప్రధాని మోడీనే బాధ్యత వహించాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సోనం వాంగ్ చుక్ ఆరోగ్య పరిస్థితిని గమనించి, తక్షణమే ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సామేలు, సిపిఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కొలిమిగుండ్ల నూతన తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు



కొలిమిగుండ్ల, (జూలై 18 పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :- కొలిమిగుండ్ల మండల నూతన తహసీల్దార్ (ఎమ్మార్వో) వోటూరు షఫీని సమరసత సేవా ఫౌండేషన్ "ధర్మం కోసం -- హిందువులందరం బంధువులం" కమిటీ సభ్యులు, పెద్దలు మరియు న్యాయవాది శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రజల సంక్షేమం, రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రభుత్వ సేవలను ప్రజలకు చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా అందించాల్సిన అవసరంపై చర్చించారు.నూతన తహసీల్దార్ వోటూరు షఫీ ప్రతినిధులను ఆప్యాయంగా ఆహ్వానించి, వారి సూచనలు, అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. ప్రజలకు న్యాయబద్ధంగా, పారదర్శకంగా సేవలు అందిస్తూ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు గోపాలకృష్ణయ్య షఫీని నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించి, మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్ర కన్వీనర్ గోపాలకృష్ణయ్య, మండల కో కేంద్ర కన్వీనర్ అడ్వకేట్ దస్తగిరి, మండల ధర్మ విస్తారకులు తిరుమలయ్య పాల్గొనడం జరిగినది.

## ఈనాడు విలేఖరి ని పరామర్శించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల

పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( జులై 18 ) బేతంచర్ల ఈనాడు విలేఖరి లక్ష్మయ్య కు గత రెండు నెలల క్రితం బైకు ప్రమాదంలో కాలు కు తీవ్ర గాయం కావడంతో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఈనాడు విలేఖరి లక్ష్మయ్య ఇంటికి వద్ద వెళ్లి ఆయనను శనివారం పరామర్శించారు. అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం.ఎల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్న లక్ష్మి, తిరుమల చౌదరి, భాస్కర్ రెడ్డి, వర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ. 52.50 లక్షలు

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 50 రోజులకు గాను హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా దేవస్థానానికి రూ. 52,50,131 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి







తెలిపారు. ప్రధాన ఆలయాల్లోని హుండీల ద్వారా రూ. 51,70,417 లక్షలు, అన్న ప్రసాదం ద్వారా రూ. 55,670 వేలు, గో సంరక్షణ ద్వారా రూ. 24,044 వేలు వచ్చిందన్నారు. అలాగే హుండిలో మలేషియా 1 రింగ్-3 నెంబర్ లబించాయన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ గ్రూప్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిచంద్రా రెడ్డి,,దేవస్థానం ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు,సుబ్బారెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, మహానంది ఏ జి బి బ్యాంకు సిబ్బంది, పలు జిల్లాల శ్రీ బాలాజీ,తిరుమల బాలాజీ సేవా సమితి,శ్రీరామ సేవా ట్రస్ట్ సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం!

- సర్వీస్ రోడ్డుపైకి వస్తుండగా దూసుకొచ్చిన మృత్యుశకటం
- మోటార్ సైకిల్ సైతం పూర్తిగా ధ్వంసం
- ఉలిందకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జాతీయ రహదారిపై అతివేగంగా దూసుకొచ్చిన ఓ బొలెరో వాహనం ఒకరి ప్రాణాన్ని బలితీసుకున్న విషాద సంఘటన ఉలిందకొండ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... ?కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, పెద్దటేకూరు గ్రామానికి చెందిన ఈరపోగు రంగస్వామి (49, తండ్రి: దివంగత చిన్న సుంకన్న) శనివారం ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో బెంగళూరు--హైదరాబాద్ జాతీయ రహదారి (చీఎ-44) పక్కనే ఉన్న మహేశ్వర రెడ్డి పొలాల సమీపంలోని సర్వీస్ రోడ్డుపైకి ఎక్కుతుండగా ప్రమాదం సంభవించింది. ?అదే సమయంలో ూ్రా26ఱ+0751 నెంబరు గల బొలెరో వాహనం డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి రంగస్వామిని బలంగా ఢీకొట్టాడు. అంతటితో ఆగకుండా రోడ్డు పక్కనే ఆపి ఉంచిన ూ్రా40జీఎ7170 నెంబరు గల మోటార్ సైకిల్‌ను కూడా సదరు వాహనం తీవ్రంగా ఢీకొట్టింది. ?అక్కడికక్కడే మృతి: బొలెరో వాహనం బలంగా ఢీకొట్టడంతో రంగస్వామికి శరీరమంతటా తీవ్ర రక్తగాయాలు, దోకుడు గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న మోటార్ సైకిల్ సైతం పూర్తిగా ధ్వంసమైంది. ?పోలీసుల విచారణ: మృతుడి భార్య ఈరపోగు పద్మావతి (42, నివాసం: ప్యాలకుర్తి గ్రామం, కోడుమూరు మండలం) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉలిందకొండ సబ్-ఇన్స్పెక్టర్ పి. నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేశారు. ఈ మేరకు జతీఅఎవ చీశీ. 69/2026, ఖ/ం 106(1), 281 దీచీూ (భారతీయ న్యాయ సంహిత) కింద కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. నిందితుడైన గుర్తుతెలియని డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# సోయా చిక్కుడు పంటలో సస్యరక్షణ చర్యలు..



బండి ఆత్మగూరు పల్లె వెలుగు జూలై 18 : బండి ఆత్మకూరు గ్రామంలో సాగుచేసిన సోయా చిక్కుడు పంటను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.. ముఖ్యంగా ఈ ఖరీఫ్ సీజన్లో రాబోతున్న ప్రకృతి విపత్తు ఎల్ నినో వర్షాభావ పరిస్థితులు వలన మొక్క వడిలిపోయినట్టు ఉన్నపుడు మల్టీ కె కానీ నానో యూరియా కానీ స్ప్రే చేసుకోవడం వలన పంట బెట్టను తట్టుకొని ఉంటుంది అని తెలిపారు. వేడి వాతావరణం ఉన్నపుడు రసం పీల్చే పురుగులు వలన నష్టం వస్తుందని, దానికిగాను అసెఫేట్ 3 జిమ్ ను లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఖరీఫ్ లో సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల బీమా ప్రీమియం చెల్లించి పంటలకు బీమా చేసుకోవాలని రైతులను కోరారు. పంట రుణాలు పొందిన రైతులు నేరుగా బ్యాంక్ సంప్రదించి పంట బీమా ప్రీమియం చెల్లించాలని, ఇతరులు మీసేవ వద్ద ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకోవాలని తెలిపారు. రైతులు మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రా సిబ్బందిని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

# రెడ్ క్రాస్ వాలంటీర్లుగా చేరండి.. యువతకు జిల్లా కలెక్టర్ పిలుపు.

**జిల్లాలో బలమైన రెడ్ క్రాస్ వాలంటీర్ సైన్యం ఏర్పాటు లక్ష్యం.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. సేవా దృక్పథం, మానవతా విలువలు కలిగిన యువత స్వచ్ఛందంగా రెడ్ క్రాస్ వాలంటీర్లుగా నమోదు చేసుకుని సమాజానికి అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం జిల్లాలో బలమైన "రెడ్ క్రాస్ వాలంటీర్ సైన్యాన్ని" ఏర్పాటు చేయడమే లక్ష్యంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ (సెట్కూర్), భారత రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన బీకాం ఏ రెడ్ క్రాస్ వాలంటర్- రెడ్ క్రాస్ వాలంటీర్‌గా మారండి" పోస్టర్‌ను కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు జి. రాజకుమారి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని యువతీ యువకులు, విద్యార్థులు సేవా దృక్పథంతో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా భారత రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్లుగా నమోదు చేసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రజలకు తక్షణ సహాయం అందించగల శిక్షణ పొందిన వాలంటీర్ల బృందం ప్రతి జిల్లాకు అవసరమని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ వాలంటీర్లుగా చేరిన వారికి సీపీఆర్ (సి పి ఆర్), ప్రథమ చికిత్స , విపత్తు నిర్వహణ , ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు, పరిశుభ్రత-పర్యావరణ పరిరక్షణ, రక్తదాన సేవలు తదితర అంశాలపై నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా యువత సేవా కార్యక్రమాల్లో సమర్థవంతంగా పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు, విద్యార్థులు పోస్టర్‌లో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ద్వారా లేదా 8985770583, 9347922901 వాట్సాప్ నంబర్లను సంప్రదించడం ద్వారా, అలాగే యతీఎతీఎ.అతీఎంఅఎశ్రీఏస్త్రఋఅశ్రీ.ఎశీఎ ఈ-మెయిల్ ఐడీ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకుని రెడ్ క్రాస్ వాలంటీర్లుగా చేరాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, సెట్కూర్ సీఈఓ డా. వేణుగోపాల్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా కార్యదర్శి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సోమశివారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత నాస్కామ్ డిజిటల్ -

# ఏఐ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి.

- 'డిజిటల్లీ స్కిల్డ్ ఆ ఇండస్ట్రీ రెడీ యూత్ - మిషన్' పోస్టర్ ఆవిష్కరణ.
- నంద్యాలలో ఉచిత డిజిటల్ స్కిల్ కోర్సుల నమోదు ప్రారంభం.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఉచిత నాస్కామ్ డిజిటల్ - ఏఐ నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకొని తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో, నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న "డిజిటల్లీ స్కిల్డ్ ఆ ఇండస్ట్రీ రెడీ యూత్ - మిషన్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించి, జిల్లాలో యువత కోసం కోర్సుల నమోదు ప్రక్రియను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన లక్ష మంది యువతకు పూర్తిగా ఉచితంగా డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ అందించడంతో పాటు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన ఆధునిక



సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు పరిశ్రమల గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలన్నారు. అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, ఐటీఐలు, విశ్వవిద్యాలయాల ప్రిన్సిపాళ్లతో సమన్వయం చేసి విద్యార్థుల నమోదు విస్తృతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెట్కూర్ సీఈఓ కె. వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో "ఏఐ అసెండ్ ", "ఇంట్రడక్షన్ టు సైబర్ సెక్యూరిటీ" తదితర కోర్సులను నాస్కామ్ నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి కళాశాల నుంచి ఒక ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌తో పాటు ఇద్దరు స్టూడెంట్ అంబాసిడర్లను నామినేట్ చేసి పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, జిల్లా ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ అధికారి సోమ శివారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ వ్యర్థాల నిర్వహణతోనే కాలుష్య నియంత్రణ

- వ్యాపార, వాణిజ్య సముదాయాలు సొంతంగా ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలి
- రోజుకు 100 కిలోల వ్యర్థాలు దాటితే 'బల్క్ వేస్ట్ జనరేటర్'గా నమోదు తప్పనిసరి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సొంతంగానే ప్రాసెస్ చేసేందుకు అవసరమైన ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ. సిరి సూచించారు. శనివారం 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా, స్థానిక జ్యోతి డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో యాజమాన్యానికి ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 పై అవగాహన కల్పించారు. అనంతరం నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి ఆమె 'బల్క్ వేస్ట్ జనరేటర్' నమోదు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు.

**ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026, స్వచ్ఛ సర్వేక్షణ్ మార్గదర్శకాల ప్రకారం.. రోజుకు 100 కిలోలకు పైగా ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేసే వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాళ్లు, విద్యాసంస్థలు తప్పనిసరిగా బల్క్ వేస్ట్ జనరేటర్లుగా నమోదు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

"సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సిపిపిబి) కేంద్రీకృత ఆన్‌లైన్ పోర్టల్‌లో సంబంధిత సంస్థలు తమ వివరాలను నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత నగరపాలక సంస్థ ఆ వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ల





ఏర్పాటుపై తగిన మార్గదర్శకాలను అందిస్తుంది. ప్రభుత్వ నిబంధనలను పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం."

-- డాక్టర్ ఏ. సిరి, జిల్లా కలెక్టర్

తమ ప్రాంగణాల్లోనే తడి వ్యర్థాలను కంపోస్టింగ్, బయోమీథనేషన్ లేదా ఇతర ఆమోదిత సాంకేతికతల ద్వారా శాస్త్రీయంగా ప్రాసెస్ చేసేలా కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రోత్సహిస్తోందని ఆమె పేర్కొన్నారు.

**నగరపాలక సంస్థపై తగ్గనున్న రవాణా భారం**

నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. వ్యర్థాలను మూలంలోనే (ఉత్పత్తి స్థానంలోనే) శాస్త్రీయంగా వేరు చేసి నిర్వహించడం ద్వారా నగరంలో కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన వ్యర్థాల నిర్వహణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ స్వీయ వ్యర్థాల ప్రాసెసింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు.

ఈ విధానం వల్ల నగరపాలక సంస్థపై వ్యర్థాల సేకరణ, రవాణా భారం తగ్గుతుందని, తద్వారా నగర పరిశుభ్రత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను వేగంగా సాధించవచ్చని కమిషనర్ వివరించారు. నిబంధనల ప్రకారం ప్రతి బల్క్ వేస్ట్ జనరేటర్ సొంతంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

హాజరైన అధికారులు:

ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈఈ పవన్, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జిలాని, అనిల్ కుమార్ మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్‌ల వద్ద పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**● రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చర్యలు ● 10 రోజుల్లో ఔటర్ రింగ్ రోడ్ పనుల్లో పురోగతి రావాలి ● జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గాను జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 'డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ' సమావేశాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు రహదారుల విస్తరణ, ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రత్యామ్నాయ రహదారులు

నగరంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్‌హెచ్‌ను లింక్ చేస్తూ చేపట్టనున్న ఔటర్ రింగ్ రోడ్ (ORR) ఏర్పాటుకు సంబంధించి రాబోయే 10 రోజుల్లో స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆనంద్ థియేటర్ వద్ద రైల్వే పనులు జరుగుతున్నందున ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. దీనిని



తగ్గించేందుకు పాత కల్లూరు రోడ్డు నుండి హైదరాబాద్--బెంగుళూరు జాతీయ రహదారి పక్కన ఉన్న హోటల్ కేశవ్ గ్రాండ్ సమీపంలోని ప్రస్తుత రహదారిని అనుసంధానించే పనులను వేగవంతం చేయాలి. ఈ ప్రత్యామ్నాయ రహదారి వల్ల నగర ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కలుగుతుంది.

**-- డా. ఏ.సిరి, జిల్లా కలెక్టర్**

రహదారుల విస్తరణ.. భూసేకరణకు ఆదేశాలు

రాళ్లదొడ్డి వద్ద 'ఎస్ కర్వ్' ప్రమాదాల నివారణ: రాళ్లదొడ్డి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న 'ఎస్ కర్వ్' వద్ద రెండు వైపులా రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను చేపట్టాలని ఆదోని ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టరేట్ రోడ్ విస్తరణ: కిడ్స్ వరల్డ్ నుండి కలెక్టరేట్ కాంప్లెక్స్ వరకు చేపట్టనున్న రోడ్ విస్తరణ పనులలో గణనీయమైన పురోగతి చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జంక్షన్ల అభివృద్ధి: ఉల్చాల జంక్షన్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

హిట్ అండ్ రన్ కేసులు: హిట్ అండ్ రన్ ప్రమాద బాధితులకు అందాల్సిన నష్టపరిహారం పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలన్నారు.

జాతీయ రహదారుల వెంట అనధికార ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌లను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలతో నిరంతరం సంయుక్త తనిఖీలు నిర్వహించాలని, పాదచారుల భద్రతకు జంక్షన్లలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

చీకటి ప్రదేశాలను సురక్షితంగా మార్చాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు గుర్తించిన బ్లాక్ స్పాట్లలో నేషనల్ హైవే అధికారులు ఇప్పటివరకు పూర్తి చేసిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో గుర్తించిన చీకటి ప్రదేశాలలో (ఋతీఎ రాజూశేం) వెలుతురు సౌకర్యం కల్పించి, వాటిని ఎంతవరకు సురక్షితమైన ప్రదేశాలుగా మార్చారనే అంశంపై మున్సిపల్ కమిషనర్‌తో సమీక్షించారు.

హాజరైన అధికారులు:

ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్‌ఈ మహేశ్వరరెడ్డి, డిటిసి శాంతకుమారి, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ ప్రభాకర్ రెడ్డి, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, జిల్లా లేప్రోసి అధికారి డా.భాస్కర్ రాజు, ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్‌ఎమ్ శ్రీనివాసులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాలలో ఎస్టీ కమిషన్ సభ్యుల ఆకస్మిక తనిఖీ

**☛మెనూ పాటించకపోవడం, భోజనంలో నాణ్యత లేకపోవడంపై పి. వెంకటప్ప ఆగ్రహం**
**☛విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: కమిషన్ సభ్యులు**
**☛హాజరైన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్, గిరిజన నేతలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలికల గిరిజన గురుకుల పాఠశాలను ఏపీ షెడ్యూల్ తెగల (ఎస్టీ) కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులను, రికార్డులను పరిశీలించిన ఆయన.. విద్యార్థినులకు అందిస్తున్న భోజన వసతిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్‌లో నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయకపోవడం, వడ్డించే భోజనంలో కనీస నాణ్యత పాటించకపోవడంపై అక్కడి సిబ్బంది, అధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అనంతరం కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప పాఠశాల



విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సంక్షేమానికి, విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రతి పాఠశాలలోనూ ఆర్ఓ (RO) ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు



చేశారు. "ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలి." -- పి. వెంకటప్ప, ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గిరిజన నాయకులు ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి (డీటీడబ్ల్యూఓ) సురేష్ పాల్గొని, పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, వసతుల వివరాలను కమిషన్ సభ్యులకు వివరించారు. వీరితో పాటు సుగాలి హక్కుల పోరాట సమితి నాయకులు గుండాల నాయక్, ఆర్‌పీఎస్‌ఎఫ్ (రాఫ్) జిల్లా అధ్యక్షులు సూర్యప్రకాష్, డీవీఎంసీ (జువీజ) మెంబర్ సురేష్, ఇతర గిరిజన సంఘాల ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

**● పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ● 'స్వర్ణాంధ్ర-- స్వచ్ఛ ఆంధ్ర'లో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ● పెద్దపాడు రోడ్డులో మున్సిపల్ కమిషనర్‌తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పాణ్యం శాసనసభ్యురాలు, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి గౌరు చరితరెడ్డి పిలుపునిచ్చారు. 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం కల్లూరు అర్బన్ పరిధిలోని 36వ వార్డు పెద్దపాడు రోడ్, హోసన్న మందిరం సమీపంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, స్థానిక అధికారులు మరియు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మొక్కలు నాటారు.

**ప్రజా భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధ్యం**

అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇళ్లతో పాటు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యాలను సాధించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. నగర అందాన్ని, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

నగర పారిశుద్ధ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

**ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు**

మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. వార్డుల్లో పారిశుద్ధ్య పనులను మరింత ముమ్మరం చేస్తున్నామని, ఎక్కడికక్కడ వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను విడివిడిగా మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు మరియు స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఛాంపియన్ షిప్ కప్ పోస్టర్ల ఆవిష్కరణ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 18: బండి ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి




కార్యాలయంలో అమరావతి ఛాంపియన్ షిప్ కప్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో వీ సి ఎం డి వారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి ఛాంపియన్షిప్ కప్ పోటీలలో భాగంగా వివిధ మండలాలలో ప్లేయర్స్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టబడింది. శ్రీశైలం నియోజకవర్గంలో శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో జూలై నెలలో ఆత్మకూరులో జరిగే అమరావతి ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా క్రీడలను నిర్వహించడానికి ఆత్మకూరు కాన్స్టిట్యూషన్ లో ఉన్న ప్రతి మండలంలో క్రీడల ను విజయవంతం చేయడానికి ఆత్మకూర్ కాన్స్టిట్యూషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మున్నా ఆధ్వర్యంలో ఈ క్రీడలు విజయవంతం చేయడానికి బండి ఆత్మకూరు మండలానికి రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు బండి ఆత్మకూరు మండలం మండల విద్యాశాఖ అధికారి యశోద నేతృత్వంలో అమరావతి ఛాంపియన్షిప్ కప్ పోస్టర్లను బండి ఆత్మకూరు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటనారాయణ, ఆత్మకూరు కాన్స్టిట్యూషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కెవికె స్టేడియం ఇన్చార్జ్ మున్నా ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలం స్పోర్ట్స్ కోఆర్డినేటర్ దండే నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు

# నేరస్థులకు శిక్షే లక్ష్యం, సమ న్వయంతో కేసుల పురోగతిపై పనిచేయాలి.

**● కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా. ● ఏపీపీలు, పీపీలు, పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించిన ... అడిషనల్ ఎస్పీ.**



పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారి ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరి యంలో ఈ - ప్రాసిక్యూషన్ అంశాలపై అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు, ఛార్జ్‌షీట్ల ను సకాలంలో ఈ - ప్రాసిక్యూషన్ లో అప్‌లోడ్ చేయడం,ఈ - కాప్స్,ఈ - సాక్ష్యా యాప్‌ల వినియోగం, డిజిటల్ సాక్ష్యాల నిర్వహణ,కేసుల పురోగతిపై తీసుకోవాల్సిన చర్యలను వివరించా రు.కేసుల దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపర చడంతో పాటు, కోర్టుల్లో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ ద్వారా నేరస్థులకు త్వరితగతిన శిక్షలు పడేలా అధికారులు సమన్వయంతో పనిచే యాలని అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా సూచించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఈ - ప్రాసిక్యూషన్ , సిసి టిఎన్ ఎస్, ఈ - కాప్స్, ఈ - సాక్ష్యా యాప్ వంటి డిజిటల్ వ్యవస్థలను పూర్తిస్థాయిలో ఉపయోగించడం ద్వారా దర్యాప్తు, కోర్టు విచారణ మరింత వేగవంతం అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని 11 మంది అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్లు (ఏపీపీలు), పబ్లిక్ ప్రాసిక్యూ టర్లు (పీపీలు) డీసీ ఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, కోర్టు మానిటరింగ్ సీఐ రామ య్యనాయుడులు ,సిసిటిఎన్ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బేతంచర్లలో MRF ప్లాంట్ ప్రారంభం

**- పరిశుభ్రమైన పట్టణాలే లక్ష్యం - ఎమ్మెల్యే కోట్ల**



బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి జులై 18 :-- బేతంచర్ల పట్టణాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా తీర్చిద్దే దిశగా మరో కీలక ముందడుగు పడింది. నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (వీ-ఖీ) ప్లాంట్ ను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజా కుమారి గనియా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్లాంట్ ను ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రతి పట్టణంలో ఆధునిక వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేసి చెత్తను శాస్త్రీయంగా సేకరించడం, వర్గీకరించడం, పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నామని పేర్కొన్నారు. వీ-ఖీ ప్లాంట్ ద్వారా తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా శుద్ధి చేసి, పునర్వినియోగానికి అనువైన పదార్థాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావచ్చని తెలిపారు. దీనివల్ల చెత్త డంపింగ్ యార్డులపై భారం తగ్గడంతో పాటు కాలుష్య నియంత్రణకు ఉపయోగపడుతుందన్నారు. "స్వచ్ఛమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది. ప్రతి కుటుంబం ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి నగర పంచాయతీ సిబ్బందికి అందించాలి. ప్రజల భాగస్వామ్యంతో బేతంచర్లను రాష్ట్రంలోనే ఆదర్శ పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దుదాం" అని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని ఆంధ్రప్రదేశ్ ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలై 25న ఆస్పరిలో ముఖ్యమంత్రి పర్యటన.

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్.**





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. ఈ నెల 25వ తేదీన ఆస్పరి మండల కేంద్రంలో నిర్వహించనున్న "సంజీవని" కార్యక్ర మానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు హాజరుకానున్న ఈ నేప థ్యంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం ఆస్పరిలో భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభా ప్రాంగణం, వీఐపీ రాకపోకల మార్గాలు, రూట్ మ్యాప్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి సంబం ధిత పోలీసు అధి కారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టా లని,ట్రాఫిక్‌ను సమర్థ వంతంగా నియం త్రించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.అలాగే సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాల వద్ద అవసరమైన పోలీసు బందోబస్తు, భద్రతా చర్యలతో పాటు ముఖ్యమంత్రి రాకపోకలకు సంబంధించిన రూట్ మ్యా ప్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయా లని సంబంధిత అధికారులను ఆదే శించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య,స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూదన్ రావు, ఆస్పరి సీఐ శ్రీనివాస్ నాయక్ ఇతర శాఖల అధికా రులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర సాధనకు అందరూ సహకరించాలి.

**● కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం. ● జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు అందరూ సహకరించాలి జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో డిఆర్ఓ, కలెక్టరేట్ ఎఓ సుభాకర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమానికి పెద్ద పీట వేస్తూ ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున, ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రజలు రోజువారీ దినచర్యలో భాగంగా వారి అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ప్రత్యామ్నాయ జ్యూట్/కాటన్ బ్యాగులు వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధిక వర్షాల కురిసిన సమయంలో నీటి నిల్వలు ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మలేరియా, డయేరియా ప్రబలకుండా విస్తృత చర్యలు పాటిస్తూ ప్రతి శుక్రవారం రోజున డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ లో పరిశుభ్రత కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## మాల ఉద్యమకారుడు సాంబశివుడిని పరామర్శించిన రాజ్ కుమార్.

**● మాల ప్రజల సంక్షేమం కోసం 40సంవత్సరాలుగా ఉద్యమాలు చేసిన ఘనత ఆయనకే సొంతం. ● కారంచేడు ఉద్యమంలో ఆయన పాత్ర కీలకం. ● మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బెల్లం రాజకుమార్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఉమ్మడి జిల్లాలో మాల ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన ఏకైక వ్యక్తి మాల మహానాడు సీనియర్ నాయకుడు, రాయలసీమ మాల మహానాడు అధ్యక్షుడు కడియం సాంబశివుడని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని నంద్యాల న్యూరో కేర్ సెంటర్ లో బ్రెయిన్ స్ట్రోక్ తో చికిత్స పొందుతున్న సాంబశివుడుని బెల్లం రాజకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మాల ప్రజల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్న ఏకైక వ్యక్తి సాంబశివుడు అన్నారు. మాల మహానాడు పేరు చెప్పుకొని ఎంతోమంది అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ ఏ రోజు కూడా ఏ ఒక్క అవినీతి ఆరోపణలు ఎదుర్కోకుండా మాలల ఐక్యత కోసమే నిలిచిన వ్యక్తి నిజమైన మాల మహానాడు నాయకుడు సాంబశివుడని అన్నారు. 2004, 2009, 2014, 2019 సంవత్సరాలలో కొన్ని రాజకీయ పార్టీలు అతనిని భారీ బడ్జెట్ తో ఆహ్వానించిన నాకు పార్టీలకంటే మాలల అభివృద్ధి ముఖ్యమని చెప్పిన ఏకైక నాయకుడని అన్నారు.

## ప్రభుత్వమిచ్చిన ల్యాండ్ సీలింగ్ భూములకు,,,,

**☛పంట బీమా Online చేసుకొనుటకు వర్తింపజేయాలి**

**☛ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు,,,,,,**

**☛పరిగల ప్రకాష్ రాజ్**

**☛ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి,,,, ,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 18 ఆంధ్రప్రదేశ్లో ఖరీఫ్ 2026 పంటకు సంబంధించి ప్రధానమంత్రి ఫసలి భీమ యోజన మరియు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాలకు ప్రభుత్వం ఇచ్చిన ల్యాండ్ సీలింగ్ భూములకు పంట బీమా వర్తించదు అంటూ పంట బీమా ఆన్లైన్ లో చేసుకో కోవడానికి లేనందున ఇబ్బందులు పడుతున్న రైతులు అదేవిధంగా పిఎం కిషన్ డబ్బులు కూడా ల్యాండ్ సీలింగ్ పొలాలు ఉన్న రైతులకు డబ్బులు పడడం లేదు అంటూ ఎమ్మిగనూరులో ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎమ్మిగనూరు పరిధిలో ఉన్న మీసేవ కేంద్రాల దగ్గర ఎంతో ఆశతో రైతులు ఎదురుచూస్తూ ఉన్నారు కానీ ఆన్లైన్లో మాత్రం నమోదు చేసుకొనుటకు అవకాశం రాలేదన్న నిరాశా మిగిలింది ప్రతి ఒక్క రైతు కంట కన్నీరు తెప్పించే విధంగా ఉంది అంటూ మాట్లాడారు రైతులు కొంతమంది ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక పంటలు సమంగా చేతికి రాక విత్తనాలు వేసిన భూముల్లో మొలకలొచ్చి వర్షం లేక అల్లాడుతున్న క్షణంలో ప్రభుత్వాలు ఈ విధంగా కూడా మమ్మల్ని ఇబ్బంది పెట్టడాన్ని మేము









తట్టుకోలేకపోతున్నామంటూ తెలియజేయడం జరిగింది తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆన్లైన్లో పంట బీమా నమోదు కు ఇబ్బందులు పడుతున్న ల్యాండ్ సీలింగ్ రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి వెంటనే మీ సేవ కేంద్రాలలో ఆన్లైన్ ల్యాండ్ సీలింగ్ రైతులకు కూడా పంట బీమా ఆన్లైన్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల రైతులందరినీ తీసుకొని పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ ను మరియు సీఎం క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హెచ్చరిస్తున్నాం. హరిజన జయన్న ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు నాగేష్ మాదిగ ఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి విజయ్ మాదిగ ఎమ్మిగనూరు తాలూకా ఉప అధ్యక్షులు సురేష్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు జి నేపాల్ పెద్దకడబూరు మండలం అధ్యక్షులు హెచ్ ఆశీర్వాదం ఏపీ ఎమ్మార్పీఎస్ కదిరికోట రంగన్న టౌన్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఇర్మియ ఆరెకంటి రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రథమ చికిత్స, సి పి ఆర్ లైఫ్ స్కిల్స్, డిజిటల్ స్కిల్స్ పైన అవగాహన కార్యక్రమము

నంద్యాల ప్రతినిధి. జూలై 18 . (పల్లె వెలుగు ):







నంద్యాల జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు సెట్కూర్ సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ శివారులోని ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రథమ చికిత్స, సి పి ఆర్, లైఫ్ స్కిల్స్, డిజిటల్ స్కిల్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెట్కూర్ జిల్లా సీఈవో డాక్టర్ వేణుగోపాల్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి డాక్టర్ అరుణకుమారి, జిల్లా ఎంప్లాయిమెంట్ మరియు స్కిల్ అధికారి సోమశివారెడ్డి, రెడ్ క్రాస్ డి ఎఫ్ ఓ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ ప్రభుత్వం ఆధ్వర్యంలో యువతకు నైపుణ్యాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పై లింకు ద్వారా జాయిన్ కావాలని, శిక్షణ పొంది తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు.రెడ్ క్రాస్ కోశాధికారి డాక్టర్ అరుణ కుమారి ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ లైఫ్ సేవింగ్ స్కిల్స్ గురించి విద్యార్థులకు మంకిన్ డివైస్ ద్వారా వివరించారు.రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ ఎస్వీఆర్ ఇంజనీరింగ్ విద్యార్థులు రెడ్ క్రాస్ పోస్టర్లో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ద్వారా లేదా 8985770583, 9347922901 వాట్సాప్ నంబర్లను సంప్రదించడం ద్వారా, అలాగే యతీఎతీ. అతీఎంఅశ్రీఎస్త్రమిఅశ్రీ.ఎశీఎ ఈ-మెయిల్ ఐడీ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకుని రెడ్ క్రాస్ వాలంటీర్లుగా చేరాలని, రెడ్ క్రాస్ వాలంటీర్లుగా చేరిన వారికి డిజాస్టర్ రిలీఫ్, ఫస్ట్ ఎయిడ్ ఆరోగ్య సేవలు, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ పరిశుభ్రత సమాజసేవకు సంబంధించిన పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## పాణ్యం నియోజకవర్గంలో 'జగన్ 2.0 సూపర్ యాప్' ఆవిష్కరణ

**● పార్టీ డిజిటల్ ఆయుధాన్ని విడుదల చేసిన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ● కార్యకర్తలను, ప్రజలను అనుసంధానించే శక్తివంతమైన వేదిక ● ఘనంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ బి.వై. రామయ్య, పార్టీ ముఖ్య నేతలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "జగన్ 2.0 సూపర్ యాప్" పాణ్యం నియోజకవర్గంలో ఘనంగా ఆవిష్కృతమైంది. వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ యాప్‌ను అధికారికంగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, 'జగన్ 2.0 సూపర్ యాప్' కేవలం సాంకేతిక అప్లికేషన్ మాత్రమే కాదని, ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చేతిలో ఉండాల్సిన శక్తివంతమైన డిజిటల్ ఆయుధం అని అభివర్ణించారు. యాప్ ప్రాధాన్యతను వివరిస్తూ





ఆయన పేర్కొన్న ముఖ్యాంశాలు: ప్రజలతో ప్రత్యక్ష బంధం: పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ప్రజలతో నేరుగా అనుసంధానం అయ్యేందుకు ఈ యాప్ ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తుంది. వేగవంతమైన ప్రచారం: పార్టీ సిద్ధాంతాలు, వైఎస్సార్సీపీ చేపడుతున్న సేవా కార్యక్రమాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుంది. కార్యాచరణ: ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి స్వయంగా తన మొబైల్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, దాని పనితీరును, వినియోగ విధానాన్ని కార్యకర్తలకు క్షుణ్ణంగా వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త ఈ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. హాజరైన ప్రముఖులు: ఈ డిజిటల్ యాప్ ఆవిష్కరణ మహోత్సవంలో కర్నూలు నగర మాజీ మేయర్ బి.వై. రామయ్య, పాణ్యం నియోజకవర్గ అబ్జర్వర్ గుండం సూర్యప్రకాష్ రెడ్డి, వైఎస్సార్సీపీ మాజీ కార్పొరేటర్లు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మహిళా నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు జగన్ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లింగ నిర్ధారణ చట్ట రిత్య నేరము: బద్వేల్ డివిజన్ రెవెన్యూ అధికారి చంద్రమోహన్

బద్వేల్, జులై 18):బద్వేల్ రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి హచ్ చంద్ర మోహన్ మరియు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి. రాజేంద్ర ప్రసాద్ వారి ఆదేశాల మేరకు సబ్ డిస్ట్రిక్ మల్టీ మెంబర్స్ అథార్టీ కమిటీ సమావేశం ఏర్పాటు ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో సబ్ డిస్టిక్ లెవెల్ సమావేశము ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ చంద్రమోహన్ గారు మాట్లాడుతూ ప్రైవేటు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు స్కాన్ సెంటర్ నందు లింగ నిర్ధారణ జరగకూడదు అటు జరిపిన వారి పైన కఠిన చర్యలు తీసుకునిబడును ప్రైవేట్ మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు స్కానింగ్ తీసుకుని సమయంలో ఆడ మగ అని లింగ నిర్ధారణ చేపట్టిన వారికి కఠినంగా శిక్షించవలనని వైద్యాధికారులకు ఆదేశాలు ఇవ్వడమైనది అన్ని రెవెన్యూ డివిజన్ అధికారి తెలియజేయడమైనది ఉప జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ డాక్టర్ బి మల్లేష్ బద్వేల్ వారు మాట్లాడుతూ మగ ఆడ అన్ని స్కానింగ్ సెంటర్లో తెలియజేస్తుంటే అటువంటి ఆస్పత్రులు మూసివేయబడునని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రాజేష్ కుమార్ డాక్టర్ వై. శ్రీనివాసులు డాక్టర్ శరత్చంద్ర డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య హెల్త్ సూపర్వైజర్స్ శివరాం రెడ్డి వి.జనార్దన్ రావు, శ్రీ రామయ్య మరియు ఆశా కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను జయప్రదం చేయండి,

## బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 18 భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ నెల జూలై 28, 29, 30 తేదీలలో మంత్రాలయంలో నిర్వహించనున్న జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య తెలిపారు. అనంతరం ఎమ్మిగనూర్ సీపీఐ కార్యాలయం దగ్గర జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దేశాన్ని ఆర్ఎస్ఎస్ కనుసైగులలో దేశాన్ని పాలిస్తున్నారని వారు తెలిపారు. నీట్ ఎంట్రన్స్ పరీక్ష లీకై 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని అందుకు బాధ్యులైన కేంద్రా విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే తొలగించాలని ఢిల్లీ నగరంలో గత 20 రోజుల నుండి దేశం కోసం న్యాయం కోసం పోరాడుతున్న గ్రేట్ సైంటిస్ట్ సోనమ్ వంగ్ చుక్ ఆరోగ్యం క్షీణించిన ప్రధానోత్ మంత్రి నరేంద్ర మోడీ స్పందించకుండా దున్నపోతు మీద వర్షం పడే విధంగా వ్యవహరించడం చాలా బాధాకరమని వారు తెలిపారు. కర్నూలు జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు దఫాలుగా పర్యటిస్తూ అనేక హామీలు తప్ప జిల్లాకు ఒరిగిందేమీ లేదని వారు తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఆర్డీఎస్ కుడి కాలువ, వేదావతి, గుండ్రేవుల ప్రాజెక్టులు పిడుగులు మట్టి కూడా ఇప్పుడు వరకు వెయ్యలేదని వారు తెలిపారు. రాష్ట్రంలో ఏలినినో ప్రభావంతో సక్రమంగా వర్షాలు రాక రైతులు వేసిన పంటలు ఎండిపోవడం జరిగిందని కాబట్టి రాష్ట్ర ముఖ్య మంత్రి రైతాంగాన్ని ఆదుకోవాల్సింది పోయి పుండు మీద కారం చల్లే పద్ధతిలో రైతులు పండించే పంటల భీమాకు ప్రీమియంను రైతులే చెల్లించాలని చెప్పడం చాలా దుర్మార్గమని వారు తెలిపారు. ఈ తరుణంలో కర్నూలు జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం ఈ నెల 28 29 30 తేదీలలో మంత్రాలయంలో జరుగుతున్న సిపిఐ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని కాబట్టి జిల్లా నలముల నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, పి పంపన్న గౌడ్, డి భాస్కర్ యాదవ్, జిల్లా సమితి సభ్యులు సోమేశ్వర్ రెడ్డి, మద్దిలేటి నాయుడు, సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి విజయేంద్ర, సిపిఐ నాయకులు బజారి, విరూపాక్షి నాయుడు, మల్లికార్జున గౌడ్, ఇస్మాయిల్, కాజా, తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 20 న మున్సిపల్ ఆఫీస్ ముట్టడి,

**● ఎస్సీ స్మశాన వాటికలో అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి,,,,, ● పార్టీలకతీతంగా దళిత నేతలు ఏకమై తరలి రావాలి,,,,,, ● డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి పిలుపు**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 18 రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక వసతులతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని కోరుతూ ఈనెల 20న సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి ఆధ్వర్యంలో దళితులు ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కార్యదర్శి యస్.రాజు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా నాయకులు సుమాల అంతోని లు తెలిపారు. వారు శనివారం ఎస్సీ కాలనీ యందు సంయుక్తంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...1996 లో దళితులకు ఏడు ఎకరముల భూమిని స్మశానానికి కేటాయించినప్పటికీ నేటికీ మౌలిక వసతుల కల్పన లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం నిర్మించిన ప్రహరీ గోడ పడమర దిశ భాగం కూలిపోయి ఐదు సంవత్సరములు పైగా గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేరని ఆవేదన చెందారు. స్మశానంలో ముళ్ళ కంప చెట్లు పెరిగి పోయావని, అంతర్గత రోడ్లు లేక ఖనన సమయంలో దళితులు ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలోని



కూటమి ప్రభుత్వం స్మశానాల అభివృద్ధికి జీవోలు జారీ చేసినప్పటికీ చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు అలసత్వం ప్రదర్శించడం సరికాదన్నారు. ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన, ప్రహరీ గోడ నిర్మాణం, కంప చెట్లు తొలగింపు, లైటింగ్, నీటి సౌకర్యాలు, మొక్కల పెంపకం, అంతర్గత రోడ్ల నిర్మాణం, ముఖ ద్వారం గేటు, ఎస్సీ స్మశాన వాటిక బోర్డు నిర్మాణం వంటి డిమాండ్లతో చేపట్టిన మున్సిపల్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున దళితులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కర్నూలు జాతీయ రహదారిపై ఘోర విషాదం: ఆర్టీసీ బస్సు కింద పడి ఐదు నెలల గర్భిణి దుర్మరణం!

## తుంగభద్ర వంతెన సమీపంలో బైక్‌ను ఢీకొట్టిన సూపర్ లగ్జరీ.. తండ్రికి తీవ్ర గాయాలు!




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జాతీయ రహదారిపై మరోసారి రక్తం చిందింది. మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఓ పండంటి కాపురంలో తీరని విషాదాన్ని నింపింది. కడుపులో పెరుగుతున్న ఐదు నెలల ప్రాణంతో సహా ఓ తల్లి రహదారిపైనే అనంత వాయువుల్లో కలిసిపోయింది. కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్-44 జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదు నెలల గర్భిణి అక్కడికక్కడే దుర్మరణం చెందగా, ఆమె తండ్రి తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. తుంగభద్ర వంతెన దాటిన అనంతరం పంచలింగాల చెక్‌పోస్ట్ సమీపంలో ఈ హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది.

అతివేగమే ముంచేసింది..

పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... ఓర్వకల్లు మండలం మీదిబిముల గ్రామానికి చెందిన చాకలి రాముడు తన కుమార్తె చాకలి ప్రియాంక (25)ను తన ఎ.పా శూ (నెం. యా33దీ 5600) ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని మద్దూరు గ్రామానికి బయలుదేరారు. ప్రియాంక ఐదు నెలల గర్భిణి కావడంతో ఆమెను జాగ్రత్తగా తీసుకెళ్లేందుకు రాముడు రోడ్డుపై వెళ్తుండగా, వెనుక నుంచి అతివేగంగా, అనాలోచితంగా దూసుకొచ్చిన ఏపీఎస్‌ఆర్‌టీసీ సూపర్ లగ్జరీ బస్సు (నెం. ఝా39 0710) వీరి వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది.

చక్రాల కింద నలిగిపోయిన ప్రాణం..

ఈ భీకరమైన ఢీకొట్టుడుకు ద్విచక్ర వాహనంపై నుంచి ఇద్దరూ విసిరికొట్టబడ్డారు. దురదృష్టవశాత్తూ, గర్భిణి అయిన చాకలి ప్రియాంక బస్సు వెనుక చక్రాల కింద పడిపోయింది. బస్సు భారీ టైరు ఆమెపై నుంచి దూసుకెళ్లడంతో శరీర భాగాలు తీవ్రంగా నలిగిపోయి, సంఘటనా స్థలంలోనే ఆమె ప్రాణాలు విడిచింది. కడుపులో పెరుగుతున్న బిడ్డతో సహా తల్లి అక్కడికక్కడే మృత్యువాత పడటం అక్కడ ఉన్న ప్రత్యక్ష సాక్షులను తీవ్రంగా చలించిపోయేలా చేసింది. ఈ ప్రమాదంలో తండ్రి చాకలి రాముడి తలకు, శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి.

డ్రైవర్‌పై కేసు నమోదు -- పోలీసుల దర్యాప్తు..

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కర్నూలు తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రుడైన రాముడిని 108 అంబులెన్స్ ద్వారా అత్యవసర చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (++ఎ)కు తరలించారు. అనంతరం ప్రియాంక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అదే ఆసుపత్రికి పంపించారు. భార్య మరియు పుట్టబోయే బిడ్డను కోల్పోయిన మృతురాలి భర్త చాకలి చిన్న బజారు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆర్టీసీ బస్సు డ్రైవర్ వెంకట నాయక్ పై కర్నూలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకుని, ప్రత్యక్ష సాక్షుల సమాచారాన్ని సేకరిస్తున్నారు.

# దివ్యాంగుల ఆవిర్భావ దినోత్సవం.

**-22న దివ్యాంగుల "డిఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవం" సభను జయప్రదం చేయండి.!**

**-రాష్ట్ర డిఈఎఫ్ ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్.**





ఆదోని (పల్లె వెలుగు): శనివారం ఆదోని పట్టణంలోని రెడ్డి జన సంఘం కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్ పత్రికా ముఖంగా మాట్లాడుతూ దివ్యాంగుల సామాజిక సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా వారి హక్కుల, రాయితీ, రిజర్వేషన్ల సాధికారతకై ఆత్మగౌరవ గళ్ళాన్నీ వినిపించేందుకు ఈ నెల 22వ తేదీ బుధవారం మన ఆదోని పట్టణంలోని "రెడ్డి జన సంఘం కమ్యూనిటీ హాల్" లో దివ్యాంగుల "డిఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవం" సభను నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రజాక్షేత్రంలోని పాలక ప్రజా ప్రతినిధులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన పలువురు నాయకులు అలాగే వివిధ దివ్యాంగ సామాజిక సంక్షేమ సంఘాల ముఖ్య నాయకులు హాజరు అవుతారని కావున ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న దివ్యాంగ సోదర, సోదరీమణులందరూ తప్పకుండా రావాలని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు, జిల్లా విభాగం నాయకులు ఇస్మాయిల్, ఎర్రిస్వామి, సోమప్ప, రంజాన్, రామదాసు, వెంకటేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, ఏజేసీజే సరళరేఖ

**- పూర్ణకుంభ స్వాగతం... స్వామివారి చిత్రపటంతో సత్కారం**





చీర్యాల, జూలై 18 (పల్లె వెలుగు): మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా కీసర మండలం చీర్యాల గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ మరియు మల్కాజిగిరి కోర్టు ఏజేసీజే సరళరేఖ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పుష్పార్చన నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి దివ్య చిత్రపటాన్ని బహూకరించి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను అతిథులకు వివరించిన నిర్వాహకులు, స్వామివారి కృపతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి, అర్చకులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొని జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, ఏజేసీజే సరళరేఖలకు ఘన సత్కారం నిర్వహించారు. భక్తిపూర్వక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆలయానికి వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# జగన్ 2.0 సూపర్ యాప్' పోస్టర్ను ఆవిష్కరించిన

**మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 18 పల్లె వెలుగు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "జగన్ 2.0 సూపర్ యాప్" ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఘనంగా ఆవిష్కృతమైంది. వైకాపా మాజీ ఎమ్మెల్సీ మాజీ ప్రభుత్వ విప్పు గంగుల ప్రభాకర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు శనివారం నాడు పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం ఆవరణలో ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ యాప్ సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 'జగన్ 2.0 సూపర్ యాప్' కేవలం సాంకేతిక అప్లికేషన్ మాత్రమే కాదని, ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చేతిలో ఉండాల్సిన శక్తివంతమైన డిజిటల్ ఆయుధం అని అభివర్ణించారు. యాప్ ప్రాధాన్యతను వివరిస్తూ ఆయన పేర్కొన్న ముఖ్యాంశాలు:

ప్రజలతో ప్రత్యక్ష బంధం: పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ప్రజలతో నేరుగా అనుసంధానం అయ్యేందుకు ఈ యాప్ ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తుంది.

వేగవంతమైన ప్రచారం: పార్టీ సిద్ధాంతాలు, వైఎస్సార్సీపీ చేపడుతున్న సేవా కార్యక్రమాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా మొబైల్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, దాని పనితీరును, వినియోగ విధానాన్ని కార్యకర్తలకు క్షుణ్ణంగా వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త ఈ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి ఓబులంపల్లి రామ్మోహన్ రెడ్డి, సునీల్, దామోదర్ రెడ్డి, మాదం చెన్నయ్య, రమేష్ గౌడ్, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

## బిక్కవోలు లో "కనెక్ట్ యూత్" అవగాహన కార్యక్రమం

అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, కర్రిదుర్గారెడ్డి,(పల్లె వెలుగు): బిక్కవోలు, జూలై:18: తూర్పుగోదావరిజిల్లా పోలీసు సూపరింటెండెంట్ నరసింహ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్య సూచనలతో, అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో బిక్కవోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవిచంద్ర కుమార్ రంగాపురం గ్రామంలోని శ్రీ రామాలయం ప్రాంగణంలో "కనెక్ట్ యూత్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు వివరించారు.అదేవిధంగా మహిళల భద్రత, మహిళలపై జరిగే నేరాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాల్సిన అవసరం, శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని అత్యవసర సహాయం పొందే విధానం, దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరిస్తూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.



ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 100 మంది గ్రామస్థులు పాల్గొని, కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.

## బిక్కవోలులో స్వర్ణాంధ్ర-- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ

అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, కర్రిదుర్గారెడ్డి,(పల్లె వెలుగు): బిక్కవోలు,జూలై 18: స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర జూలై--2026 కార్యక్రమంలో భాగంగా శనివారం బిక్కవోలు మండలంలో ఘన వ్యర్థాల నిర్వహణ, భారీ వ్యర్థ ఉత్పత్తిదారులు (బీడబ్ల్యూజీలు) అవగాహన కార్యక్రమం, అలాగే ఎస్ఏఎస్ఏ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు బాధ్యతాధికారి ఎంపీడీవో వై. మునేశ్వరరావు, పరిపాలన అధికారి వి.ఎన్. ప్రసాద్, ఎన్డీఏ కూటమి నాయకులు ఓ.వి. కృష్ణారావు చౌదరి, గొర్ల త్రిమూర్తులు, బిక్కవోలు గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అధికారులు సూచించారు. అనంతరం అందరూ (ఎస్ఏఎస్ఏ) ప్రతిజ్ఞ చేశారు.



## జి.ఎస్.రావు చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు



అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, కర్రిదుర్గారెడ్డి (పల్లె వెలుగు): అనపర్తి/నిడదవోలు, జూలై 18:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) మాజీ అధ్యక్షుడు, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకుడు స్వర్గీయ జి.ఎస్.రావు చిత్రపటానికి అనపర్తి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి - శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు, గోపాలపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు తో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జి.ఎస్.రావు కుమారుడు, నిడదవోలు మాజీ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు ని మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భారీ విద్యుత్, ఓవర్ లోడ్ తో గృహోపకరణాలు ధ్వంసం

**నెల్లిమక్కులో ఆందోళన స్పందించిన స్థానిక నేతలు**



విశాఖపట్నం /పెదగంట్యాడ, జూలై 18(పల్లె వెలుగు): పెదగంట్యాడ పరిధిలోని నెల్లిమక్కు-సదాంపట్టు సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నిన్న రాత్రి జరిగిన సాంకేతిక లోపంతో పలు గ్రామాల్లో గృహోపకరణాలు కాలిపోయి స్థానికులు తీవ్ర నష్టపోయారు. వివరాల్లోకి వెళితే నిన్న రాత్రి 9:40 గంటల సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ పై ఒక్కసారిగా భారీ ఓవర్ లోడ్ పడటంతో చినకోరాడ, నెల్లిమక్కు, అయ్యన్నపాలెం గ్రామాల్లో వోల్టేజ్ పెరిగిపోయింది. ఈ ప్రభావంతో ఇళ్లలోని టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, ఫ్యాన్లు మరియు ట్యూబ్ లైట్లు కాలిపోయాయి. రాత్రి 10 గంటల సమయంలో స్థానికులు 75వ వార్డు కార్పొరేటర్ పులి ఝాన్సీ లక్ష్మీ భాయ్, వెంకట రమణారెడ్డిలకు సమాచారం అందించారు. వెంటనే వారు పెదగంట్యాడ సబ్-స్టేషన్ ఏఈని సంప్రదించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. బాధితులకు తగిన సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీపాద శ్రీవల్లభ మహసంస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం

పిఠాపురం, జూలై18(పల్లె వెలుగు): పిఠాపురం పట్టణం శ్రీపాద శ్రీవల్లభ మహ సంస్థానం నందు 23.03.2026వ తేదీ నుండి ది.18.07.2026 వరకు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ఎండోమెంట్ ఆఫీసర్ వి.వెంకటేశ్వరరావు, వి.ఫణీంద్ర కుమార్ తనిఖీదారుడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్యక్షతన కార్యనిర్వహణాధి కారిణి సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుండీ ద్వారా వచ్చిన సొమ్ము లెక్కింపు చేయగా వచ్చిన ఆదాయం రూ.13,99,743.00 ఆదాయం వచ్చిందని తెలియజేశారు.దీనిని ఫిక్స్ డిపాజిట్ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ హుండీ లెక్కింపులో భజన బృందం మహిళలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నమస్తే ఎమ్మిగనూరు ప్రజా సమస్యలపై పోరుబాట

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 18
ఎమ్మిగనూరు మండలంలో మల్కాపురం కన్నీటి గాథ విన్న రాజీవ్ రెడ్డి.ప్రజల బాధలు చూసి చలించిపోయిన నాయకుడు.




ప్రజల సమస్యలే తన రాజకీయానికి పునాది అని నమ్ముతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి "నమస్తే ఎమ్మిగనూరు -- ప్రజా సమస్యలపై పోరుబాట" కార్యక్రమం రెండో రోజు ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామంలో పర్యటించారు.

గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజీవ్ రెడ్డి , అనంతరం సెయింట్ థామస్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని గ్రామ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించారు.

అయితే దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో ప్రశాంతత కనిపించినాగ్రామ వీధుల్లో మాత్రం ప్రజల కష్టాలు, కన్నీళ్లు, ఆవేదన రాజీవ్ రెడ్డి ని కలచివేశాయి.

గ్రామంలో అడుగుపెట్టిన వెంటనే మహిళలు, వృద్ధులు, యువకులు, రైతులు ఆయన చుట్టూ చేరి తమ గోడును వినిపించారు. ముఖ్యంగా స్థానిక ఎస్సీ కాలనీలో పరిస్థితులు చూసిన రాజీవ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఎక్కడ చూసినా మురుగునీరు.
ఎక్కడ చూసినా దుర్వాసన..
ప్రతి వీధిలో దోమల బెడద...
ప్రతి ఇంటిలో అనారోగ్య భయం...
ఇదే మల్కాపురం ఎస్సీ కాలనీ పరిస్థితి అనిస్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.



వర్షం పడితే మురుగునీరు మా ఇళ్లలోకి వస్తుంది.పిల్లలు జ్వరాలతో బాధపడుతున్నారు.ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు..అంటూ మహిళలు తమ ఆవేదనను రాజీవ్ రెడ్డి ముందు వ్యక్తం చేశారు.

ప్రజల బాధలను విన్న రాజీవ్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ప్రజలు నివసించే ప్రాంతాలు ఇలా ఉంటే అధికార యంత్రాంగం ఏమి చేస్తోందని ప్రశ్నించారు.

గ్రామమంతా పర్యటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.

సోషల్ మీడియాలో అభివృద్ధి కథలు చెప్పడం సులభం కానీ మల్కాపురం వీధుల్లోకి వచ్చి ప్రజల బాధలు చూడగల ధైర్యం కూటమి ప్రభుత్వ నాయకులకు ఉందా?" అని ప్రశ్నించారు.

రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తోంది.. డ్రైనేజీలు మూసుకుపోయాయి. తాగునీటి సమస్య వేధిస్తోంది. పెన్షన్ల కోసం వృద్ధులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.ఇదేనా మీ రెండేళ్ల పాలన?" అంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలనే ఉద్దేశంతో రాజీవ్ రెడ్డి గ్రామస్తుల సమక్షంలోనే పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి డ్రైనేజీలను వెంటనే శుభ్రం చేయాలని, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, తాగునీటి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు గ్రామ ప్రజల్లో కొత్త నమ్మకాన్ని నింపాయి.

ప్రజల సమస్యలు ముఖ్యమా. లేక రాజకీయ నాయకుల మెప్పు ముఖ్యమా మీరు ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజలకు సేవ చేయడానికి జీతాలు తీసుకుంటున్నారు. ప్రజలకు సమస్యగా మారకండి. సమస్యలకు పరిష్కారంగా నిలవండి." అంటూ అధికారులను గట్టిగా హెచ్చరించారు.

గ్రామ సచివాలయాన్ని పరిశీలించిన రాజీవ్ రెడ్డి అక్కడి పరిస్థితులు చూసి ఆశ్చర్యపోయారు. పగిలిపోయిన కిటికీలు.వర్షపు నీటితో నిండిపోయిన గదులు. నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ ఆస్తులు చూసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజలకు సేవలు అందించే సచివాలయానికే ఈ దుస్థితి ఉంటేగ్రామ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు" అని వ్యాఖ్యానించారు.

గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజీవ్ రెడ్డి భావోద్వేగంతో మాట్లాడుతూ.

మీ కష్టాలు చూస్తుంటే బాధగా ఉంది. మీ బాధలు నా బాధలు. మీ సమస్యలు నా సమస్యలు. అధికారంలో ఉన్నవారు చూడని కష్టాలను నేను చూస్తున్నాను... వినని గోడును నేను వింటున్నాను.

నమస్తే ఎమ్మిగనూరు కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వస్తాను ప్రతి ఇంటి తలుపు తడతాను. మీ కోసం ఎంతవరకైనా పోరాడుతాను." అని హామీ ఇచ్చారు.

అలాగే గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గుర్తు చేస్తూ.

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా చూసారు. ప్రతి కుటుంబానికి పెద్దకొడుకులా అండగా నిలిచారు. నేడు ప్రజలు ఆ పాలనను ఎందుకు గుర్తు చేసుకుంటున్నారో మల్కాపురం పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది." అని అన్నారు.

ఈ రోజు మీ కన్నీళ్లు చూశాను. మీ బాధలు విన్నాను మీ సమస్యలకు న్యాయం జరిగే వరకు మీతోనే ఉంటాను. 2029లో ప్రజల ప్రభుత్వం తిరిగి రావాలి. ప్రజల పాలన మళ్లీ స్థాపించాలి. అదే మన అందరి లక్ష్యం." అని పిలుపునిచ్చారు.

మల్కాపురం గ్రామంలో జరిగిన ఈ పర్యటన కేవలం రాజకీయ కార్యక్రమం కాదు ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని వారి పక్షాన నిలబడిన ఒక ప్రజానాయకుడి బాధ్యతాయుతమైన అడుగుగా గ్రామ ప్రజలు అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో మల్కాపురం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్సార్ నగర్ దళిత వార్డులలో రోడ్లు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించారు: -డివైఎఫ్ఐ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక వైయస్సార్ నగర్ లో ఒక దళిత వార్డులో రోడ్డు నిర్మించకుండా కక్షపూర్వకంగా వ్యవహరించడం ప్రభుత్వాలకు తగదని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ అన్నారు. ఈరోజు వైయస్సార్ నగర్ లోని సామాజిక శంఖారావం భాగంగా సర్వే నిర్వహించడం జరిగింది ఈ సర్వేలో వైఎస్సార్ నగర్ వార్డు ప్రజలు వారి ఇబ్బందులను వారి సమస్యలను తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా వైయస్సార్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర నుండి వరుసగా మూడు వీధులు వరకు రోడ్ల నిర్మాణం జరిగింది. నాలుగవ వీధిలో రోడ్డును ఆపేసి 5 నుంచి రోడ్డు ప్రారంభించడం అనేది జరిగింది ఎందుకంటే ఆ వీధిలో దళితులు మరియు పేదవారు ఉన్నారు. వారిపై ఎందుకు వివక్షత చూపుతున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ గా ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఈరోజు వైఎస్ఆర్ నగర్ లో రోడ్లు లేక పూర్తిగా కాలువ లేక అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఈరోజు రాజకీయ నాయకులకు వార్డు కౌన్సిలర్లకు వారి ఓట్లతో అయినా మీకు పని ఉన్నది. ఆ వీధిలో ఉన్న సమస్యలు మీకేం పట్టవా వారి ఆవేదన మీకు పట్టదా అదేవిధంగా రోడ్ల కోసం ఎమ్మెల్యేలను అధికారంలో ఎంత అడిగినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని చెప్పేసి వారి ఆవేదన తెలిపారు. అదేవిధంగా ఈరోజు నంద్యాల జిల్లా కలెక్టర్ ని , మున్సిపల్ కమిషనర్ ని , మంత్రి ఫరూక్ ని ఈ సందర్భంగా ఒక విషయం అడుగుతున్నాం దళిత ప్రాంతాలలో నివసించే వారిపై మీకు ఎందుకు చిన్న చూపు ఎందుకు ఇంత వివక్షత కక్ష చూపుతున్నారు. ఈరోజు అక్కడ ప్రజలు ఎన్నోసార్లు మేము వెళ్లి అడిగాము ఇదిగో చేస్తున్నాం అదిగో చేస్తున్నామని అంటున్నారు. సమస్యలు పరిష్కరించడం లేదని వారి అంటున్నారు. తక్షణమే వైయస్సార్ నగర్ లోని అన్ని ఏరియాలలో రోడ్ల నిర్మించి సైడ్ కాలువలు నిర్మించాలని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కమిటీగా మంత్రి ఫరూక్ ని , జిల్లా కలెక్టర్ ని, మున్సిపల్ కమిషనర్ ని కోరారు. అదేవిధంగా ముఖ్యంగా దళితులు నివసించే వీధిలో ఒక రాజకీయ నాయకుడు ఉన్నందువలన ఆ వీధిలో రోడ్డును ఆపేయడం ఎంతవరకు న్యాయమని ఈ సందర్భంగా డివైఎఫ్ గా ప్రశ్నిస్తున్నామని నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. వీటిని గమనించి తక్షణమే వైయస్సార్ నగర్ రోడ్ల సమస్యపై కాలువల సమస్యపై ఆ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే స్పందించాలని లేనియెడల వార్డులో ఉన్న ప్రజలను కలుపుకొని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నందమూరి నగర్ కార్యదర్శి సాయి అధ్యక్షులు ఇర్ఫాన్ మరియు ఆ ప్రాంత ఫాదర్ ఇస్రాయెల్ మరియు ప్రసాద్ , మా భాష లక్ష్మీదేవి ఇమాముషం, వినయ్ లక్ష్మన్న తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.




# సోనమ్ వాంగ్‌చుక్‌కు అండగా నిలుద్దాం

**కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: జాతీయ మాల మహానాడు**

దమ్మాయిగూడ, జూలై 18 (పల్లె వెలుగు): లడఖ్‌కు చెందిన ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షకు దేశవ్యాప్తంగా మద్దతు తెలపాలని జాతీయ మాల మహానాడు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గుజ్జుక పరుశురాం పిలుపునిచ్చారు. అలాగే నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీలు, సాంకేతిక లోపాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, గత మూడు వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావాలన్న ఆయన డిమాండ్ న్యాయబద్ధమైనదని పేర్కొన్నారు. సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణిస్తోందని ఆందోళన వ్యక్తం చేసిన పరుశురాం, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు. అవసరమైతే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం దమ్మాయిగూడ డివిజన్ ఆర్జీకే కాలనీలోని చైతన్యభూమి అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమం అనంతరం నిరసన చేపట్టనున్నట్లు పరుశురాం తెలిపారు. విద్యార్థులు, యువత, వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.



# నంద్యాల నియోజకవర్గంలో.. ప్రతిష్టాత్మకంగా 'జగన్ 2.0' సూపర్ యాప్ ఆవిష్కరణ! ...వైసీపీ




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాఅభిప్రాయాలకు, సమస్యల పరిష్కారానికి, ప్రజల గొంతుకగా సరికొత్తగా 'జగన్ 2.0' సూపర్ యాప్ను లాంచ్ చేసి విప్లవానికి నాంది పలికింది . వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'జగన్ 2.0 సూపర్ యాప్'ను నేడు నంద్యాల నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో మాజీ



ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ఆధ్వర్యంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ సిఇసి మెంబర్స్ దేశం సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, స్టేట్ మహిళా విభాగం సెక్రటరీ శశి కళ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ముఖ్య నేతలు జగనన్న 2.0 సూపర్ యాప్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

*ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ముఖ్య నేతలు మాట్లాడుతూ...వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరిని ఒకే తాటిపైకి తెచ్చేందుకు, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో, ముఖ్య నేతలతో నేరుగా అనుసంధానం చేసేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు క్షేత్రస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు అందరూ ఒకే డిజిటల్ వేదికపైకి వచ్చేలా ఈ యాప్ను అత్యంత అధునాతన సాంకేతికతతో రూపొందించారని తెలిపారు. ప్రధానంగా కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రాజకీయ వేధింపులపై నేరుగా పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసేందుకు ఇందులో 'డిజిటల్ డైరీ' సదుపాయాన్ని కల్పించారని వెల్లడించారు. పార్టీ అధికారిక ప్రకటనలు, ప్రెస్ మీట్లు, పర్యటనలు, లైవ్ అప్డేట్స్ అన్నీ ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్కరికీ తక్షణమే అందుబాటులోకి వస్తాయని నేతలు వివరించారు. వైసీపీ అఫిషియల్ ఫేస్ బుక్, ఇంస్టా గ్రాం అక్కౌంట్స్ కూటమి నేతలు బ్లాక్ చేయించారని పేర్కొన్నారు. లక్షలాది సబ్ స్క్రిబర్లను కోల్పోవల్సివచ్చిందన్నారు. సోషల్ మీడియాలో పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు, వైఎస్సార్సీపీ డిజిటల్ సైనికులుగా మారేందుకు ఈ యాప్ ఒక అద్భుతమైన ఆయుధమని శ్రేణులకు పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ప్రతి ఒక్కరూ గూగుల్ ప్లే స్టోర్ నుండి 'జగన్ 2.0' యాప్ను వెంటనే డౌన్లోడ్ చేసుకుని, సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ నాయకులు పిలుపునిచ్చారు.,*

కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, జిల్లా వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడురసూల్ ఆజాద్, జిల్లా వైసీపీ మున్సిపల్ అధ్యక్షుడు టైలర్ శివ,జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అమృతరాజ్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్,వైసీపీ జిల్లా సెక్రెటరీ దేవనగర్ బాషా, గన్ని కరీం, వైసిపి లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి,నంద్యాల అసెంబ్లీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు మనోజ్, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ కౌన్సిలర్స్ ఆరిఫ్ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, కలాం భాష, షాదిక్ భాష, మెస చంద్రశేఖర్, చింత శ్రీనివాసులు, సుబ్బారాయుడు, వైసిపి నాయకులు సాయిరాం రెడ్డి, శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, రహంతుల్లా, కాలువ నాగరాజు, పైలెట్, రమేష్, ఎర్రన్న, మగ్గం రఫీ, బ్రహ్మయ్య,తిమ్మరాజు,తదితరులు పాల్గొన్నారు

# కర్నూలులో గుట్టురట్టు: అసాంఘిక కార్యకలాపాల కింగ్ పిన్ 'పూల లక్ష్మి' ఎట్టకేలకు అరెస్ట్!

**ముజఫర్ నగర్ వ్యభిచార ముఠా సూత్రధారి కటకటాల్లోకి.. అద్దె ఇల్లే అడ్డాగా నెరపిన చీకటి దందా.. కోర్టు రిమాండ్!**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అసాంఘిక కార్యకలాపాల సామ్రాజ్యానికి పోలీసులు గట్టి బ్రేక్ వేశారు. గత వారం ముజఫర్ నగర్ ప్రాంతంలో కలకలం రేపిన వ్యభిచార ముఠా కేసులో అసలు సూత్రధారి, ప్రధాన నిర్వాహకురాలు 'పూల లక్ష్మి'ని పోలీసులు ఎట్టకేలకు పక్కా ప్లాన్తో అదుపులోకి తీసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్గా మారిన ఈ కింగ్ పిన్ అరెస్టుతో నగరంలోని బ్రోకర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

అద్దె ఇల్లే అడ్డాగా..

గత వారం కర్నూలు నగరంలోని ముజఫర్ నగర్ నివాస ప్రాంతంలో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించిన సంగతి విదితమే. ఆ దాడుల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ అడ్డంగా దొరికిపోయిన ఆరుగురు నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. అయితే ఆ సమయంలో తప్పించుకు తిరుగుతున్న ఈ చీకటి దందా అసలు సూత్రధారి ఎవరనే కోణంలో పోలీసులు తమ విచారణను ముమ్మరం చేశారు. ఈ లోతైన దర్యాప్తులోనే విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పూల లక్ష్మి అనే మహిళ ముజఫర్ నగర్లో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని, స్థానికులకు ఎలాంటి అనుమానం రాకుండా పక్కా ప్లాన్తో ఈ అసాంఘిక నెట్వర్క్ను నడుపుతున్నట్లు పోలీసులు ఆధారాలతో సహా నిరూపించారు. పక్కా సమాచారంతో నిఘా పెట్టిన పోలీసులు, శనివారం ఆమెను అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరిచారు. నిందితురాలికి గౌరవ న్యాయస్థానం రిమాండ్ విధించడంతో ఆమెను జైలుకు తరలించారు.

వాట్సాప్ చాటింగ్లపై పోలీసుల నిఘా -- కస్టమర్ల జాబితా లీక్?

ఇదిలా ఉండగా, పూల లక్ష్మి అరెస్టుతో ఈ కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఆమె ఆధీనంలో ఉన్న మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు, అందులోని డేటాను విశ్లేషిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా పూల లక్ష్మితో వాట్సాప్ ద్వారా నిరంతరం చాటింగ్ చేస్తూ, విలాసాల కోసం ఆమె అడ్డాకు వస్తున్న పలువురు విటులు, దందాలో భాగస్వామ్యమున్న కీలక వ్యక్తుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ చాటింగుల్లో సమాజంలో పేరున్న పలువురి పేర్లు ఉన్నట్లు సమాచారం వస్తుండటంతో, వారి పాత్రపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. త్వరలోనే మరికొందరి అరెస్టులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.

పోలీసుల ఉక్కుపాదం -- గట్టి హెచ్చరిక:

నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, నివాస ప్రాంతాలలో ఇటువంటి అసాంఘిక, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని పోలీసులు ఈ సందర్భంగా అత్యంత ఘాటుగా హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగుతాయని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# అందెశ్రీ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు

**☛2034 వరకు ప్రజా ప్రభుత్వానిదే అధికారం: సీఎం రేవంత్ రెడ్డి**

**☛అందెశ్రీ స్మృతి వనం శంకుస్థాపనలో ముఖ్యమంత్రి భావోద్వేగ ప్రసంగం**




హైదరాబాద్, జూలై 18 (పల్లె వెలుగు): ప్రముఖ కవి, తెలంగాణ ఉద్యమ గాయకుడు అందెశ్రీ తనకు ఆత్మీయ బంధువుతో సమానమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. అందెశ్రీ స్మృతి వనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పోషించిన పాత్రను స్మరించుకుంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు. నిరాశ, నిస్పృహల సమయంలో అందెశ్రీ పాటలు తనకు ధైర్యం, స్ఫూర్తిని ఇచ్చాయని సీఎం గుర్తు చేసుకున్నారు. ఇటుకపై ఇటుక పేర్చి ఇళ్లు కట్టిన తాపీ మేస్త్రీగా జీవించిన అందెశ్రీ, అక్షరాలపై అక్షరాలు పేర్చి ఉద్యమ గీతాలను రచించి ప్రజల్లో చైతన్యాన్ని నింపారని కొనియాడారు. ఆయన పాటలు తూటాల్లా దూసుకెళ్లి, మరఫిరంగుల్లా అణచివేత గోడలను బద్దలు కొట్టాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర గీతంగా నిలిచిన "జయ జయహే తెలంగాణ" గీతం కోట్లాది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అయితే గత పదేళ్లలో కుట్రపూరితంగా ఆ గీతాన్ని వినిపించకుండా చేశారని విమర్శించారు. అయినప్పటికీ, పెన్నులపై మన్ను కప్పినా గనుల్లా మొలకెత్తినట్లుగా నేడు తెలంగాణలో ప్రతి పాఠశాలలో, ప్రతి గడపలో ఆ గీతం మారుమోగుతోందని తెలిపారు. ఆత్మగౌరవాన్ని ఎన్నడూ రాజీ పడని వ్యక్తిగా అందెశ్రీని అభివర్ణించిన సీఎం, దొరల గడప తొక్కకుండా తన పాటను తెలంగాణ ప్రజలకే అంకితం చేశారని చెప్పారు. తెలంగాణను చెరబట్టే ప్రయత్నం జరిగితే అందెశ్రీ పాటగా తిరిగి వచ్చి ప్రతిఘటిస్తారని వ్యాఖ్యానించారు. తెలంగాణ బిడ్డల ఉద్యోగాల కోసం తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్న ముఖ్యమంత్రి, ఏడాది కాలంలో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశామని తెలిపారు. ఎల్బీ స్టేడియం, శిల్పకళా వేదికలలో తల్లిదండ్రుల సమక్షంలో యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందించిన సందర్భం తమ ప్రభుత్వానికి గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఖాళీ ఉద్యోగాన్ని భర్తీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా, చాకలి ఐలమ్మ మనుమరాలిని మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడంతో పాటు, ఉద్యమకారుడు కోదండరాంను ఎమ్మెల్సీగా అవకాశం కల్పించామని గుర్తు చేశారు. అలాగే తొమ్మిది మంది కవులను కోటి రూపాయల నగదు బహుమతితో సన్మానించి గౌరవించామని చెప్పారు అందెశ్రీ, గద్దర్, సోనియా గాంధీ వంటి మహనీయుల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్న ముఖ్యమంత్రి, 2034 వరకు ప్రజా ప్రభుత్వానిదే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు.



# పేరాయిపల్లెలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 18, పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండల పరిధిలోని పేరాయపల్లి



జడ్పీహెచ్ హైస్కూల్ లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్కూల్ ఆవరణంలో శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల అభివృద్ధి అధికారి నూర్జహన్, డిప్యూటీ ఎంపీడీవో సరళ, ఎంఈఓ శోభా వివేకమతి, మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, మాజీ సర్పంచ్ ఉపేంద్ర, మండల స్థాయి అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిగుంటలో పడి ఇద్దరు మహిళలు మృతి



ఉయ్యాలవాడ జులై 18, పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండల పరిధిలోని బోడెమ్మనూరు గ్రామ సమీపంలో గల కుందూనది నీటి గుంటలో పడి ఇద్దరు మహిళలు శనివారం మృతి చెందారు. పక్కీర రసూల్ బి (38) పక్కీర బీబీ (50)లు ఇద్దరూ గొర్రెలు తోలుకొని కుందూ నది ఒడ్డున గల ఇంజేడు పొలాలలో గడ్డి మేపుటకు వెళ్ళి నీటి లోతు తెలియక గుంటలో మునిగిపోయారు.మొదట పక్కీర రసూల్ బి నీళ్లలో దిగి మునిగిపోతూ ఉండగా వెంటనే ఆమెను కాపాడటానికి ఆమెతో పాటు పక్కీర బీబీ కూడా నీటిలో దిగింది. ఈత రాకపోవడంతో ఊపిరాడక ఇద్దరూ నీటిలో మునిగి చనిపోయారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ డి ఎస్ పి శ్రీనివాస రావు, రూరల్ సీఐ బీవీ రమణ ఉయ్యాలవాడ ఎస్సై లు ఘటనా స్థలాన్ని సందర్శించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు

ఈరోజు ఆత్మకూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ




ముఖ్యమంత్రివర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిన్న ఆవిష్కరించిన జగన్ 2.0 యాప్ పోస్టర్ను ఆవిష్కరించి, యాప్ వినియోగంపై నాయకులు, కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారమ్లు, బూత్ స్థాయిలో నిర్వహించిన మినిట్స్ ఆఫ్ మీటింగ్లో లో నమోదు చేసిన ఏ ఎస్ డి డి వివరాలపై సమగ్ర అవగాహన కల్పిస్తూ, వాటి సేకరణ, పరిశీలన మరియు సమర్పణ విధానంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మరియు వెలుగోడు పట్టణ, మండల అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఏ లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.